# శాంతి

# SANTI

విశ్వమానవ సాభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

నవంబరు/November - 2021



ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్ తన్మయో భవేత్

ఏకం సత్ విప్రా బహుధా వదంతి

ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.

– ఋగ్వేద సంహిత


# శాంతి

# SANTI

**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

సంపుటి / Vol. 97 | నవంబరు/November - 2021 | సంచిక/No.11


| వ.నెం. | విషయ సూచిక | పేజి నెం. |
|---|---|---|

| 1. | ప్రార్థన – శ్రీమహాభారతము | 2 |
| 2. | ధ్యానము – శ్రీ సదాశివ బ్రహ్మేంద్రులవారు | 3 |
| 3. | ఓంకార్ ఆత్మకథ – అనువాదం : శ్రీమతి బొప్పన అరుణాదేవి | 4 |
| 4. | అరుణాచల దీపోత్సవం : శ్రీ శివానంద స్వామి | 11 |
| 5. | భగవత్ కృప – శ్రీ అఖండానంద సరస్వతీ మహరాజ్ | 13 |
| 6. | నీ పరమోన్నత మిత్రుడు మనస్సు – స్వామి చిదానంద | 15 |
| 7. | అనిత్యమైన లౌకిక ప్రేమ – స్వామి రామదాస్ | 16 |
| 8. | శ్రీతులసీ సర్వస్వము – జి.వి.యస్. సుబ్రహ్మణ్యం | 18 |
| 9. | తెలివి తక్కువ ఈగ – చిన్మయ మిషన్ | 20 |
| 10. | విజ్ఞప్తి – గో సంతతికై గోశాల విస్తరణ | 22 |
| 11. | దాతలకు విజ్ఞప్తి | 23 |
| 12. | కార్యక్రమములు, విరాళములు | 24–28 |



*** ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులు కాని. సంపాదకులు కారు.**


**జీవిత సభ్యత్వం రూ. 1000/–లు సాలుసరి రూ.100/–**

# ప్రార్థన

**శ్రీ మహాభారతము**

**కృష్ణార్జునావూచతుః**

**నమో భవాయ శర్వాయ రుద్రాయ వరదాయ చ ।**
**పశూనాం పతయే నిత్యమ్ ఉగ్రాయ చ కపర్దినే ॥**

కృష్ణార్జునులు అన్నారు. 'భవునికి, శర్వునికి, రుద్రునికి, వరదునికి, పశుపతికి, ఉగ్రునికి, కపర్దికి సదా నమస్కారం.

**మహాదేవాయ భీమాయ త్ర్యంబకాయ చ శాంతయే ।**
**ఈశానాయ మఖఘ్నాయ నమో2స్త్వంధకఘాతినే ॥**

మహాదేవునికి, భీమునికి, త్ర్యంబకునికి, శాంతునికి, ఈశానునికి, మఖధ్వంసికి, అంధకాంతకునికి నమస్కారం.

**కుమారగురవే తుభ్యం నీలగ్రీవాయ వేధసే ।**
**పినాకినే హవిష్యాయ సత్యాయ విభవే సదా ॥**

కుమారుని తండ్రికి, నీలగ్రీవునికి, బ్రహ్మకు, పినాకధారికి, హవిష్యునికి, సత్యునికి, విభవునకు నమస్కారం.

**లోహితాయచ ధూమ్రాయ వ్యాధాయానపరాజితే ।**
**నిత్యనీలశిఖండాయ శూలినే దివ్య చక్షుషే ॥**

**హంత్రే గోప్త్రే త్రినేత్రాయ వ్యాధాయ వసురేతసే ।**
**అచింత్యాయాంబికాభర్త్రే సర్వదేవస్తుతాయ చ ॥**

**వృషధ్వజాయ ముండాయ జటినే బ్రహ్మచారిణే ।**
**తప్యమానాయ సలిలే బ్రహ్మణ్యాయాజితాయ చ ॥**

**విశ్వాత్మనే విశ్వసృజే విశ్వమావృత్య తిష్ఠతే ।**
**నమో నమస్తే సేవ్యాయ భూతానాం ప్రభవే సదా ॥**

లోహితాక్షునకు, ధూమ్రవర్ణునికి, వ్యాధరూపధరునికి, అనపరాజితునికి, నిత్యమూ నల్లని కేశాలు కలవానికి, శూలధరునకు, దివ్య చక్షువులు కలవానికి, సంహారకునకు, రక్షకునకు, త్రినేత్రునకు, వ్యాధునకు, హిరణ్యరేతునకు, అచింత్యునికి, అంబికానాథునకు, సర్వదేవతల చేత స్తుతింపబడేవానికి, వృష ధ్వజునికి, ముండిత శిరస్కునకు, జటాధారికి, బ్రహ్మచారికి, తపింపచేసేవానికి, సలిల రూపునకు, బ్రహ్మణ్యునకు, అజితునికి, విశ్వాత్మకు, విశ్వస్రష్టకు, విశ్వాన్ని ఆవరించి ఉన్న వానికి, సేవింపదగిన వానికి, ప్రాణుల ఉత్పత్తికి కారణుడైన వానికి నీకు సదా నమస్కారం.

**బ్రహ్మవక్త్రాయ సర్వాయ శంకరాయ శివాయ చ ।**
**నమో2స్తు వాచస్పతయే ప్రజానాం పతయే నమః ॥**
బ్రాహ్మణులు ముఖరూపంగా కలవానికి, సర్వరూపునకు, శుభకరునకు, మంగళ కరునకు, వాచస్పతికి నమస్సు. ప్రజాపతికి నమస్సులు.

**నమో విశ్వస్య పతయే మహతాం పతయే నమః ।**
**నమః సహస్రశిరసే సహస్రభుజమృత్యవే ॥**
**సహస్రనేత్రపాదాయ నమో2సంఖ్యేయకర్మణే ।**
విశ్వపతికి నమస్కారం. మహాత్ములను పాలించే వానికి నమస్కారం. సహస్ర శీర్షునకు, సహస్రభుజుడైన మృత్యు స్వరూపునికి నమస్సులు. సహస్రనేత్రాలు పాదాలు కలవానికి, అసంఖ్యాకమైన కర్మలు చేసేవానికి నమస్సులు.

**నమో హిరణ్య వర్ణాయ హిరణ్య కవచాయ చ ।**
**భక్తానుకంపినే నిత్యం సిధ్యంతాం నో వరః ప్రభో ॥**
హిరణ్య వర్ణునికి, హిరణ్య కవచునికి భక్తులపై కృపకలవానికి నిత్యమూ నమస్కారం. ప్రభూ! మా కోరిక సిద్ధించునుగాక"!

**ఏవం స్తుత్వా మహాదేవం వాసుదేవః సహార్జునః ।**
**ప్రసాదయామాస భవం తదా హ్యస్త్రోపలబ్ధయే ॥**
సంజయుడు చెపుతున్నాడు.
అర్జునునితో కలిసి శ్రీకృష్ణుడు మహాదేవుని ఈ రీతిగా స్తుతించి, అస్త్రాన్ని పొందడం కోసం అప్పుడు భవుని ప్రసన్నం చేసుకొన్నాడు.

# ధ్యానము

**శ్రీ సదాశివ బ్రహ్మేంద్రుల వారు**

యాచిత్ప్రభా త్వమితి మేయ విభాసయిత్రీ
యత్సంక్రమాద్ఘటపటా ద్యవభాసికా ధీః
ఆ బ్రహ్మకీట మహ మిత్య వభాసమానా
యా సైవ సంవిదితి చింతయ సంతతం త్వమ్

ఏ చిత్తుయొక్క ప్రకాశం విషయ వస్తువుల్ని 'నీవు'గా వెలిగించి చూపుతుందో, దేని ప్రసరణ వల్ల బుద్ధి ఘటాన్ని, పటాన్ని విచక్షింప గలుగుతుందో, దేనివల్ల బ్రహ్మ నుండి పురుగు వరకు 'నేను' అనే భావం వెలుగుతోందో అదే సంవిత్తు అని నీవు నిరంతరం భావన చెయ్యి. (ఆత్మ విద్యా విలాసం నుండి)

# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామీజీ ఆత్మకథ

అనువాదం : శ్రీమతి బొప్పన అరుణాదేవి

**అధ్యాయం - 32**

## లాస్ ఎంజిల్స్‌లో క్రొత్త శాంతి కేంద్ర స్థాపన

మనం సంకల్పం చేస్తే గడ్డిపరకను కూడా కదిలించలేము. కాని అదే భగవంతుని సంకల్పము, కోరిక అయినట్లయితే కొండలు కూడా కదులుతాయి. నాకు ఇంకా చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది. ఆ రోజుల్లో శాంతి సందేశము తూర్పు పడమర దేశాల్లో, అమెరికా అంతటా ఎంతగా వ్యాపించి పోయిందో తలుచుకున్నప్పుడు. నేను అమెరికాలో తూర్పు ప్రాంతములో నివసిస్తున్నప్పటికీ చాలా తరుచుగా పడమర తీరంలోని ప్రజల నుండి, భక్తుల నుండి, లాస్ ఎంజిల్స్‌లో శాంతి కేంద్రాన్ని స్థాపించవలసిందిగా ఆహ్వానాలు అందాయి. అలాగే కాలిఫోర్నియా నుండి కూడా శాంతి సందేశం అందించవలసిందిగా అక్కడి శాంతి కాముకులు ఆధ్యాత్మికంగా ఆసక్తి గల భక్తుల నుండి ఆహ్వానం అందింది. చిట్టచివరికి న్యూయార్క్ నగరం నుండి దాదాపు మూడువేల మైళ్ళ దూరంలో ఉన్న లాస్ ఏంజిల్స్ నగరానికి వెళ్ళడానికి నిర్ణయించుకున్నాను.

డా. ఇ. హెచ్. గ్రోవ్ అనే పెద్దవాడయిన వైద్యుడు లాస్ ఎంజిల్స్‌లో ఉన్నాడు. ఆయన స్వామి వివేకానంద, అలాగే స్వామి రామతీర్థ భక్తుడు. డా॥ హెన్రిగ్రాస్ అనే వేరొక వైద్యుడు, ఇద్దరూ కలిసి నాకు కావల్సిన ఏర్పాట్లు అన్నీ చేశారు. లాస్ఏంజిల్స్‌లో క్రొత్తగా ప్రారంభించబోతున్న శాంతి కేంద్రానికి దగ్గరలోనే ఒక పెద్ద ఇల్లు నా కోసం అద్దెకు తీసుకున్నారు. అలాగే మరియామాత నాతో పాటుగా వచ్చి అక్కడ శాంతి కేంద్రం ఏర్పాట్లతో సహాయపడింది.

శాంతి పత్రికలో ఈ వివరాలన్నీ ప్రకటించారు.

**మా పాశ్చాత్య శాంతి కేంద్రాలు అమెరికాలో**

డా॥ హెన్రి గ్రోస్, ప్రెసిడెంట్, శాంతి కేంద్రము 111 సౌత్ ఆల్‌వరాడో స్ట్రీట్, లాస్ ఏంజల్స్, కాలిఫోర్నియా నుండి ఆగస్టు 28 1930 వ్రాయబడిన లేఖలో

మా శాంతి కేంద్రంలో మొత్తం నలభై మంది ధ్యాన తరగతులకు హాజరవుతున్నారు. చాలా తక్కువ సమయంలోనే వారు దాదాపు గంట సేపు ధ్యానంలో గడుపుతున్నారు. ఇప్పటివరకు ముగ్గురు మంత్రదీక్ష తీసుకున్నారు. స్వామి ఓంకార్ గారు మాతో ఉండటం మాకు చాలా సంతోషంగా, అద్భుతంగా ఉంది. సాధకలు అందరూ వారి మార్గదర్శనంలో భగవంతుని సన్నిధిని అనుభవంలోనికి తెచ్చుకుంటున్నారు.

ప్రియమైన స్వామీజీ ప్రబోధాల వలన మేమందరము భగవదనుభవాన్ని పొందగల్గుతున్నాము. ఆగష్టు 24వ తేదీన స్వామీజీ 'భగవంతుని సన్నిధి' అనే అంశంపై ప్రసంగించారు. అది విన్న తర్వాత సాధకులందరూ భగవచ్చింతనలో నిమగ్నమయి నిశ్చలస్థితిని, మౌనంగా హృదయంలో ప్రశాంతతను పొందారు.

ఇంకొక లేఖ కూడా శాంతి పత్రిక సంపాదకులు స్వామి రాజేశ్వరానంద గారికి ఈ విషయాలనే ప్రస్తావిస్తూ అందింది. అది ఈ విధంగా ఉంది.

**శ్రీ స్వామి ఓంకార్ గారు అమెరికాలో – రెండవ శాంతి కేంద్ర స్థాపన**

డా॥ హెన్రిగ్రాస్, లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియా, యు.ఎస్.ఎ. జులై 22, 1930లో వ్రాసిన లేఖ

నేను ఎంతో సంతోషంగా ఈ లేఖను వ్రాస్తున్నాను. ఈ రోజు నేను 1000 డాలర్లు విరాళంగా శాంతి ఆశ్రమానికి పంపుతున్నాను. బంగారు కాలిఫోర్నియా నుండి లాస్ ఏంజెల్స్ జులై 19, 1930న మా ప్రియమైన సోదరుడు స్వామి ఓంకార్ గారి రాకను పురస్కరించుకొని ఈ విరాళాన్ని పంపుతున్నాను.

ఆయన తన మొదటి ఉపన్యాసము మొదలు పెట్టి నాలుగు మంత్ర దీక్షలు జులై 19 నుండి 20 వరకు ఇచ్చారు. ఈ రెండు రోజులు మేము వారి రాకను పురస్కరించుకొని సంతోషంగా వేడుకలు చేసుకొన్నాము. రెండవ శాంతి కేంద్రము స్థాపన జరిగిన శుభ సందర్భముగా మేము చాలా సంతోషంగా ఉన్నాము.

నేను నిజాయితీగా చెపుతున్నాను. ఏదో ఒక రోజు తప్పకుండా అవకాశం చేసుకొని నేను మీ అందరినీ కలుసుకుంటాను. ఇప్పుడు మనమందరము ఒకే మార్గంలో పయనిస్తున్న సాధకులము. స్వామీజీ వద్ద మంత్రదీక్ష పొంది మనమందరము చాలా దగ్గరయ్యాము. విశ్వశాంతి ప్రయోజనాల కొరకై మన మందరము కలిసి పనిచేద్దాము. మన శాంతి కేంద్రాల ద్వారా విశ్వశాంతికై ప్రయత్నము చేద్దాము.

'జగదంబ' అనే మహిళ పాశ్చాత్య భక్తురాలు. నేను కాలిఫోర్నియాలో ఉన్నప్పుడు నాకు ఎన్నో సేవలు చేసింది. ధ్యాన తరగతులకు వచ్చే విద్యార్థులకు మేము క్రొత్తగా ప్రారంభించిన శాంతి కేంద్రంలో శిక్షణ ఇచ్చేవాళ్ళము. వైద్యులు నాకు అవసరమయిన సదుపాయాన్ని ఏర్పాటు చేసి చాలా జాగ్రత్తగా చూసుకొనే వారు. కేంద్రంలోనే కాకుండా బయటి పనులు కూడా వారే చూసుకునేవారు. నిజానికి అసలయిన ఆనందము, సంతృప్తి మన అంతరంగంలోనే కొలువై ఉంటాయి. ఎవరి హృదయం పవిత్రంగా, నిశ్చలంగా ఉంటుందో వారిలో ఆనందం నెలకొంటుంది.

మరియా మాతృదేవి నా పట్ల ఎంతో శ్రద్ధ వహించేది. ఆమెకు చాతనయిన పద్ధతుల్లో క్రొత్తగా ఏర్పడిన శాంతి కేంద్రం పనులు చక్కబెట్టేది. మా మొదటి శాంతి

కేంద్రము మరియూ ఆశ్రమము వదిలి రావాల్సి వచ్చినందుకు ఆమెకు కొద్దిగా బాధగానే ఉండేది. కుమారి అన్నా బెస్సింగ్ లాస్ ఏంజెల్స్‌లో మాకు చాలా సహాయం చేసేది. ఆమె పవిత్రమయిన ఆత్మ స్వరూపిణి. ఆమెకు కుటుంబ సభ్యులు ఎవ్వరూ లేరు. ఒంటరిగా ఉండేది. అందువలన అంకితభావంతో, ఎంతో భక్తిశ్రద్ధలతో మా పనులలో సహాయపడేది. ఆమె భారతదేశానికి వచ్చి తన జీవితమంతా శాంతి ఆశ్రమానికి సేవ చేస్తూ గడపాలనుకుంది. ఇంకా ఎందరో సోదరులు, సోదరీమణులు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలలో శాంతి ప్రచారం కోసం తమ జీవితాలను అంకితం చేశారు. వారందరి పేర్లు ఇక్కడ ప్రస్తావించలేక పోతున్నాను. ఎందువల్లనంటే చాలామంది ఉన్నారు. కాని నేను వారందరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. శాంతి ప్రచారము కోసం నిస్వార్థంగా వారు అందించిన సేవలు చిరస్మరణీయములు.

శ్రీమతి హాగన్, జగదంబ, హాలివుడ్‌లో నివసిస్తుంది. కాని ఆమె క్రమం తప్పకుండా లాస్ ఏంజెల్స్ శాంతి కేంద్రంలో ధ్యాన తరగతులకు వస్తుండేది. ఆమె తన ఇంటిలోనే శాంతి కేంద్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించుకుంది. ఆమె ఇంట్లో నీగ్రో వనిత పనిచేస్తుండేది. ఆమె పేరు గ్రేస్ బ్రౌవున్. ఆమె కూడా ఎంతో భక్తిశ్రద్ధలు, ప్రేమానురాగాలు చూపించేది నా పట్ల. నా కోసం ప్రత్యేకంగా ఆరోగ్యకరమయిన, రుచికరమయిన ఆహార పదార్థాలు తయారుచేసి నా చేత తినిపించేది. ఆమె ఎంతో ప్రేమతో నన్ను 'బిడ్డా!' అని పిలిచేది. అది విని నా సాధకులయిన విద్యార్థులు, స్నేహితులు చాలా ముచ్చటపడేవారు. కుమారి గ్రేస్ బ్రౌన్ మంచి వస్తువులను సేకరించి తెచ్చేది. ఆ విధంగా మా శాంతి కేంద్రం యు.ఎస్.ఎ.లో చాలా చక్కగా పనిచేసింది.

న్యూయార్క్ నగరంలో శ్రీమతి లిల్లి ఇంట్లో కూడా ఒక నీగ్రో మహిళ పని చేస్తుండేది. ఆమె పేరు సారాహాస్మిత్. ఆమె కూడా నన్ను 'బిడ్డా!' అని పిలిచేది. అప్పుడు నేను చాలా సంతోషించేవాడిని. నేను తెల్లవారికే కాకుండా నల్లవారికి కూడా బిడ్డని అయినందుకు, నీగ్రో పనిమనిషి చాలా భక్తి కలది. ఆమె న్యూయార్క్ శాంతి కేంద్రానికే కాకుండా మాతృశాస్త్ర భారతదేశంలోని శాంతి కేంద్రానికి కూడా మంచి భక్తురాలిగా మారింది. భారతదేశంలో శాంతి కేంద్రానికి భక్తులయిన కుటుంబంలోని వారు కొందరు జబ్బుపడి మందులు, మంచి దుస్తులు లేక ఇబ్బందులతో మరణించారని తెలుసుకొని చాలా బాధపడింది. ఒక భక్త కుటుంబం వారు జ్వరంతో మరణించారు. అది విని ఆమె తాను దాచుకున్న కొద్ది డబ్బును భారతదేశంలోని వారికి మందుల కోసం విరాళంగా ఇచ్చింది. ఆమె పెన్ని పెన్ని చిన్న కిడ్డీబ్యాంక్‌లో దాచుకొని తన కోసం చలికాలంలో వేసుకునే కోటు కొనుక్కోవాలనుకుంది.

చలికాలంలో అమెరికాలో విపరీతమయిన చలితో బాధపడతారు. నీళ్ళు కూడా మంచులాగా మారిపోతాయి. నేను లిల్లితో భారతదేశంలో మాణిక్యం అనే భక్త కుటుంబంలోని వారు జ్వరంతో చనిపోయారు అని చెపుతుండగా విన్న నీగ్రో పనిమనిషి నా వద్దకు తన కిడ్డీ బ్యాంక్‌తో వచ్చి "నా బిడ్డా! దూరంగా ఉన్న భారతదేశంలోని ఆశ్రమంలో డబ్బు కొరత ఉంది అని తెల్సి నాకు చాలా బాధగా ఉంది. నేను ఎప్పటి నుండో దాచుకున్న ఈ కొద్ది డబ్బు నీవు తీసుకుంటే నేను చాలా సంతోషిస్తాను. దీనితో ఆకలితో బాధపడే కొంతమందికయినా అన్నం పెడితే నాకు సంతోషంగా ఉంటుంది. నా కోసం చలి కోటు లేకపోయినా ఫర్వాలేదు" అని చెప్పింది.

ఆమె మాటలు నా హృదయాన్ని ద్రవింపచేశాయి. ఎంతో కృతజ్ఞతా భావంతో వినయంగా ఆమె విరాళాన్ని స్వీకరించి ధన్యవాదాలు చెప్పాను. మొత్తం లెక్కపెడితే అవి పది డాలర్లు ఉన్నాయి. దానితో ముప్పైవేల క్వినైన్ మందులు కొని ఆశ్రమం చుట్టు ప్రక్కల గ్రామాల్లోని పేదవారందరికి, జబ్బు పడిన వారికి పంచాము. అది విని ఆమె చాలా సంతోషించి, ప్రతి సంవత్సరము పది డాలర్లు విరాళంగా ఇస్తానని చెప్పింది. మీకు చెప్పవలసిన పనిలేదు, నేను ఆమె సహృదయతకూ, త్యాగనిరతికి, గొప్ప బుద్ధికి ఎంతగా కదలిపోయానో, ఆమె పేరు మీద వెంటనే భారతదేశానికి విరాళం అందింది. అది తెలుసుకున్న మహిళలు ఆమెను ఎంతగానో అభినందించారు. శ్రీమతి హేవార్డ్ ఆమెకు చాలా ఖరీదయిన ఉన్ని కోటును బహుమతిగా ఇచ్చింది. కాబట్టి మనం ఎవరికయినా ఇవ్వటం నేర్చుకుంటే, భగవంతుడు మనకు అవసరమయినవి ఎవరో ఒకరి ద్వారా సమకూరుస్తాడు. కొందరు ప్రేమమూర్తులయిన, నిస్వార్ధపరులు సేవాభావం గలవారిని, సేవకులను కూడా మా శాంతి కేంద్రాలు ప్రేరేపించాయి. ఎలాంటి ఆర్భాటం లేకుండా చేసే మా నిస్వార్ధ సేవలను ప్రశంసిస్తూ ఎందరో భారతీయ సోదరులకు వారి విరాళాలను అందచేసేవారు. గొప్పతనమంతా దైవానికే చెందుతుంది.

శ్రీమతి హేగన్ హృదయము ఎంతో పవిత్రమయినది. ఆమెకున్న విశ్వప్రేమ గురించి నేను ఆమెకు 'జగదంబ' అని పేరు పెట్టాను. 'జగదంబ' అంటే విశ్వమాత. అది తెలుసుకొని ఆమె, ఆమెకున్న మంచి హృదయం గల స్నేహితులు, ఆత్మబంధువులు చాలా సంతోషించారు. ఒక మంచి రోజు చిన్న వేడుక చేసి ఆమెకు 'జగదంబ' అని నామకరణం చేశాను. ఆమెకు వర్జీనియా అనే కూతురు, లేలాండ్ అనే కుమారుడు ఉన్నారు. ఇద్దరూ కూడా నన్ను ఎంతో ప్రేమతో సొంత సోదరుడిలా భావించి వారి కారులో సముద్రపు ఒడ్డున బీచ్‌కి గాని, లేదా అందమైన ఉద్యానవనాలకి గాని తీసుకు వెళుతుండేవారు. లేలాండ్ ఇంకా చిన్నవాడు, మంచి మెకానిక్, ఐదు డాలర్లు పెట్టి ఒకసారి వాడిన కారు కొని దాన్ని బాగుచేశాడు. బయటికి వెళ్ళడానికి

ఆ కారునే ఉపయోగించేవాడు. నన్ను కూడా అతని కారులోనే బయటికి వెళ్ళడానికి రమ్మని ఆహ్వానించేవాడు. కాని జగదంబ అందుకు ఒప్పుకునేది కాదు. నా జీవితం ప్రమాదంలో పడటం ఆమెకు ఇష్టం లేదు.

లాస్ ఏంజిల్స్‌లోని శాంతి కేంద్రాలలో చిన్న పిల్లలు ఎప్పుడూ నా చుట్టూ మూగుతుండేవారు. నేను వారందరితో స్నేహపూర్వకంగా మాట్లాడేవాడిని. బాబి అనే చిన్న పిల్లవాడు నా ఒళ్ళో కూర్చున్న ఛాయాచిత్రం మా శాంతి కేంద్రంలో తీయబడింది. వాళ్ళ తల్లిదండ్రులు ఇన్సూరెన్స్ ఏజెంట్లుగా పనిచేస్తూ భూములు అమ్ముతుండేవారు.

జగదంబ హాలివుడ్‌లో నివసించేది. అక్కడ హాలివుడ్ సినిమాతారలు నివశించేవారు. వారంతా చాలా పేరు ప్రఖ్యాతలున్న తారలు. భగవంతుడు చాలా తమాషాగా అలాంటి ప్రసిద్ధి పొందిన స్థలంలో మా శాంతి కేంద్రాన్ని నెలకొల్పడానికి అవకాశం కల్పించాడు. ఆయన పనిముట్టుగా నన్ను వాడుకుంటున్నాడు. జగదంబ, ఆమె గౌరవనీయులైన స్నేహితుల కోరిక మేరకు అక్కడ శాంతి కేంద్రాన్ని ప్రారంభించడం జరగడంతో లాస్‌ఏంజెల్స్‌లోని కేంద్రానికి విడవకుండా వచ్చి ధ్యానతరగతులకు హాజరవటమే కాకుండా శాంతి సందేశాలను బాగా ప్రచారము చేసేది. ఆమె ఇంటిలోనే నూతన శాంతి కేంద్రాన్ని భగవంతుని దయ వలన ప్రారంభించాము.

ఆ రోజుల్లో నేను నూతన శాంతి కేంద్రము స్థాపించడానికి చాలా ఆత్రుతపడేవాడిని. ఎవరయినా భక్తులు వచ్చి వారి ఇళ్ళల్లో, లేదా వారి దగ్గరలోని కేంద్రాల్లో, వారి నగరాల్లో క్రొత్త కేంద్రాలను ప్రారంభించమని అడిగినప్పుడు నేను చాలా సంతోషంగా అందుకు అంగీకరించేవాడిని. పెన్‌సిల్‌వేనియా, మినియా, పాలీస్, చికాగో నగరాలలో ఆ విధంగా చాలా నూతన శాంతి కేంద్రాలు ప్రారంభించబడినాయి. ఎక్కువగా అంకితభావము, సేవాభావము, భక్తి శ్రద్ధలు గల భక్తుల ఇళ్ళలోనే ప్రారంభించేవాళ్ళము. అక్కడికి చుట్టు ప్రక్కల భక్తులు, క్రొత్తవారు, ఆధ్యాత్మికంగా ఆసక్తి గల వారు ఎందరో వస్తూండేవారు. గొప్పతనమంతా ఈ ప్రపంచాన్ని సృష్టించిన ఆ సృష్టికర్తకే చెందుతుంది. ఆయన దివ్య సంకల్పము వల్లనే తూర్పు పడమర దేశాల్లో ఉన్న శాంతి కేంద్రాలు వెలిసాయి.

నా వద్ద చాలా అందమయిన ఖరీదయిన పవిత్రమయిన బైబిల్ గ్రంథము ఉంది. దాని పేరు 'రెడ్ లెటర్ టెస్ట్‌మెంట్'. దానిపై బంగారు అక్షరాలతో ఓంకార్ స్వామికి అని వ్రాసి ఉంది. అంత అమూల్యమైన కానుక డా॥ హెన్రీగ్రోస్, ప్రెసిడెంట్ లాస్ ఏంజెల్స్ శాంతి కేంద్రము అతను ఇచ్చాడు. ఆయన వ్రాసిన మాటలు ఆయన ప్రేమను, భక్తిని దాటి చెబుతున్నాయి. ముప్పై ఏడు సంవత్సరాల క్రితం ఇచ్చినా అది ఇప్పటికి కూడా క్రొత్త గ్రంథంలా ఉంటుంది. అందులో ఆయన వ్రాసిన మాటలు నిన్ననే వ్రాసినట్లుగా చాలా తాజాగా అనిపిస్తాయి.

ప్రియమైన నా సోదరా!

మేము నిరంతరము శ్వాస తీసుకుంటున్నాము. జీవిస్తున్నాము. ఆలోచిస్తున్నాము. కదులుతున్నాము. భగవంతుని సన్నిధిని అనుభూతి చెందుతున్నాము. ప్రతి రోజు మేము భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. దేవుని బిడ్డ అయిన జీసస్ క్రీస్తు పేరిట జీవము, ప్రేమ, జ్యోతి అయిన పరమాత్మను మీ పుట్టినరోజు కోసం ప్రార్థిస్తున్నాము. మీరు ప్రారంభించిన నూతన శాంతి కేంద్రాలను నెలకొల్పి శాంతి సందేశాన్ని ప్రపంచమంతా వ్యాప్తి చేయాలని ఆకాంక్షిస్తూ మీ దివ్యమైన కార్యక్రమాలకు భగవంతుని ఆశీస్సులుండాలని కోరుకుంటున్నాను.

అక్టోబర్ 10, 1930, డా॥ హెన్రీగ్రాస్, సోదరుడు, లాస్ ఏంజెల్స్ శాంతి కేంద్రము

చాలా మంది నా పాత భక్తులు నా పుట్టినరోజు వేడుకలు జనవరి నెలలో కాకుండా అక్టోబర్ నెలలో ఎందుకు జరుగుతున్నాయి అని తెలుసుకోవాలని కుతూహల పడుతుంటారని భావిస్తున్నాను. ఆరోజు ఆశ్రమంలో పూజలు, ప్రార్ధనలు, ధ్యానం జరుగుతాయి. నేను ఎలాంటి వాడినంటే ప్రత్యేకంగా పుట్టినరోజు జరుపుకోవాలని అనుకోను. ఎందుకంటే ప్రతిరోజు నాకు పుట్టినరోజు వంటిదే. నేను ఎప్పుడూ ఈ క్షణంలో జీవించడానికే ప్రయత్నిస్తుంటాను. గతాన్ని పాతిపెట్టి భవిష్యత్తుని గురించి ఎలాంటి ఆలోచనలు చేయను. రోజులు గడచిన తర్వాత అక్టోబర్ 10వ తేదీ నా పుట్టిన రోజుగా భావించి వేడుకలు చేస్తుండేవారు. కాని ఒకరోజు అనుకోకుండా ఇంటిలో నా జాతక చక్రం ఉన్న కాగితాలు దొరికాయి. అవి వారు ఆశ్రమానికి పంపించారు. అప్పుడే తెలిసింది. నా పుట్టిన రోజు అక్టోబర్ 10వ తేదీన కాదని జనవరి 21వ తేదీ అని. అప్పటి నుండి ఆ రోజు ఆశ్రమంలో ఏకాహం, నిరంతర నామ జపము, కోటి పత్రి పూజ, లక్షపత్రి పూజ, శివునికి అభిషేకాలు, కోటి బిల్వార్చన మొదలయినవి సంతోషంగా జరుపబడుతున్నాయి.

నా ఆత్మకథ చదువుతున్న పాఠకులు ఆశ్చర్యపడతారు. నేను హాలివుడ్‌లో దాదాపు సంవత్సరము పైననే ఉన్నాను కాని ఒక్కసారి కూడా సినిమా చూడలేదు. ప్రపంచ ప్రఖ్యాత సినిమాలు అక్కడ ప్రదర్శించబడతాయి. నేను ఎప్పుడూ నూతన శాంతి కేంద్రాలను స్థాపించి భక్తుల హృదయాల్లో శాంతి బీజాలు నాటే ప్రయత్నంలో తీరిక లేకుండా ఉండేవాడిని.

జగదంబ ఇంటిలో ప్రారంభించిన శాంతి కేంద్రము ప్రారంభోత్సవానికి చాలా మంది బాగా చదువుకున్న వారు, మేధావులు, హాలివుడ్ నటీనటులు, పేరు ప్రఖ్యాతులున్న వారు, లాస్ ఏంజెల్స్‌లో శాంతి కేంద్రము సభ్యులు, డా॥ గ్రోవ్, గ్రాస్, మరియా, ఇంకా మా శాంతి కేంద్రాల్లో ధ్యాన తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఇలా

ఎందరో హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతంగా, సంతోషంగా జరిగింది. కార్యక్రమానికి వచ్చిన వారందరూ అది తమ అదృష్టంగా భావించారు. శ్రీమతి హేగన్స్ బంధుమిత్రులు, సామాజిక సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. వారందరూ వచ్చి వేడుకని సంతోషముగా, ప్రశాంతంగా జరిపించారు. ఎప్పటిలాగే నేను ప్రశాంతంగా తేలికయిన భాషలో శాంతి సందేశాన్ని అందించాను. అనంతరము ఎందరో మేధావులు, సైంటిస్టులు, సినిమాతారలు మా శాంతి కార్యక్రమాలను కొనియాడుతూ ప్రసంగించారు. శాంతి సందేశాలు ఒక హృదయం నుండి మరొక హృదయానికి చేరుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రపంచమంతటా శాశ్వతంగా శాంతిని నెలకొల్పవలసిన అవసరముందని అందరూ ముక్తకంఠంతో నినదించారు. ఆ రోజంతా చాలా ఆనందంగా గడిచింది.

ప్రార్థన, ధ్యానము తర్వాత శ్రీమతి హేగన్ వచ్చిన అతిథులందరికీ చాలా రుచికరమైన పదార్థాలు, కాఫీ, టీ, ఐస్‌క్రీమ్ మొదలైనవి ఏర్పాటు చేసింది. ప్రతివారము సమావేశాలు జరిగేవి. ఎంతో దూర ప్రాంతాల నుండి కూడా పవిత్రమయిన హృదయము గల భక్తులు సమావేశాలకు హాజరయ్యేవారు. అందువలన వారికి ఎంతో ప్రయోజనము చేకూరేది.

డా॥ గ్రోవ్ నేచురోపతి వైద్యుడుగా మంచి పేరు ప్రఖ్యాతలు పొందాడు. లాస్ ఏంజెల్స్‌లో ఆయనకి సొంతంగా శానిటోరియమ్ ఉంది. ఎనభై సంవత్సరాల వృద్ధుడు అయినా చాలా చలాకీగా, యువకుడిలా ఉండేవాడు. ఆయన శానిటోరియమ్ సూర్యరశ్మి పడే గాజు గదులతో, చక్రాలపై కదిలే విధంగా ఉండేది. అందువలన దానిని ఎటు కావాలంటే ఆ దిక్కుగా కదిలించి సూర్యకాంతి రోగులపై సూటిగా పడే విధంగా అమర్చేవారు. ఆయన వద్ద కదిలే కట్టడాలు, స్నానపు గదులు, ఆవిరితొట్టెలు, సూర్యస్నానం చేసే గదులు అన్నీ  ఆయన ఆఫీస్ గది ప్రక్కనే ఉండేవి. అవన్నీ చూడాలి తప్ప మాటల్లో వర్ణించటం సాధ్యం కాదు. అల్లోపతి వైద్యులు ఆశవదిలేసినవి, ఇక తగ్గవు అనుకున్న జబ్బులను కూడా డా॥ గ్రోవ్ తన ప్రకృతి వైద్యంతో నయం చేసేవాడు. అలాంటి వారి వద్ద నుండి ఆయన కేవలము ఇరవై ఐదు రూపాయలు లేదా ముప్పై రూపాయలు మాత్రమే తీసుకునేవాడు. ఆయన ఎంత దయామయుడు అంటే పేదవారికి ఉచితంగానే వైద్యం చేసేవాడు.

డా॥గ్రోవ్ స్వామి వివేకానంద శిష్యుడు. ప్రస్తుతము లాస్‌ఏంజెల్స్ శాంతి కేంద్రానికి చాలా చురుకయిన సభ్యుడు కావటం వలన ఆయన శానిటోరియమ్‌లో అన్ని సౌకర్యాలను నా వైద్యం కోసం ఉచితంగా వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాడు. నా తుంటి ఎముక విరగటం వలన అక్కడ ప్రకృతి వైద్యంలో భాగంగా ఎంతో అద్భుతమయిన వైద్య విధానాలు, సూర్య స్నానం, మసాజ్‌లు, ఇంకా ఇతర విధానాలన్నీ డా॥ గ్రోవ్ నాకు చేసేవారు. అవన్నీ నా ఆరోగ్యానికి ఎంతో మేలు కల్గించాయి. నేను ఎల్లప్పుడూ డా॥ గ్రోవ్, డా॥ గ్రాస్ మరియు జగదంబా మొదలైన వారి పట్ల ఎంతో కృతజ్ఞతా భావంతో ఉండేవాడిని. హాలివుడ్‌లో శాంతి కేంద్రంలో, లాస్ ఏంజెల్స్‌లో వారందరూ నా పట్ల ఎంతో ఆదరాభిమానాలు చూపించారు.

# అరుణాచల దీపోత్సవము

**శ్రీ శివానంద స్వాములవారు**

## శివుడు - శివపూజ

తమిళనాడులోని తిరువణ్ణామలైలో శివుడు ఒక పర్వత రూపమును ధరించెను. తమ తమ గొప్పదనమును గూర్చి పోరాడుచున్న బ్రహ్మ మఱియు విష్ణువు యొక్క గర్వమును శివుడిచ్చట అణచివేసెను. ఒక రోజు శివుడు ధ్యానస్థితుడై యుండగా పార్వతి అతనిని వదలి అరుణాచల పర్వతమునకు వెళ్ళెను. అచ్చట ఆమె తపస్సు నొనర్చెను. ఆమె గౌతమమునికి అతిథిగా నుండెను. ఈమె తపస్సు నొనర్చుచున్న కాలములోనే పార్వతిచే ఆజ్ఞాపింపఁబడిన దుర్గ మహిషాసురుని సంహరించెను. పార్వతి శివుని అరుణాచలేశ్వరునిగా దర్శించెను. ఆమె శివునిచే మరల తీసుకొనిపోబడి "అపీతకుచాంబ" నామముతో అర్థనారిగా చేసుకొని, తన పార్శ్వమునందుంచుకొనెను.

అరుణాచలేశ్వరుడు తేజోలింగము. పంచభూత క్షేత్రములలో అరుణాచలము అగ్ని తత్త్వమునకు సంబంధించి యున్నది.

తిరువణ్ణామలైకి అరుణాచలమనెడి మరియొక పేరు కలదు. పూర్వకాలములో అనేక సిద్ధపురుషులీపర్వతము నందు వసించిరి. ఇద్యకదర్, అరుణగిరినాథర్ ఇచ్చట నివసించిరి. కార్తీక నక్షత్రము నందు పౌర్ణమి వచ్చినప్పుడు ప్రతి సంవత్సరము కార్తీక మాసము (నవంబరు)లో కార్తీక దీపమును వెలిగించుటకీ స్థలము ప్రఖ్యాతి వహించినది. ఈ దీపమును సాయంకాలము 5 లేక 5–30 గంటలకు వెలిగింతురు. ఒక పెద్ద రాయిలోని గోతి యందు నెయ్యి, నూనె మఱియు కర్పూరమును నింపుదురు. నేతియందొక పెద్దవత్తిని వేసి వెలిగింతురు. ఈ జ్యోతిని పదునారు మైళ్ళ దూరమునుండి కూడా చూడవచ్చును. ఈ జ్యోతిని దర్శించినవారికి పునర్జన్మ లేదని చెప్పుదురు. ఈ జ్యోతి అఖండముగా మూడు మాసముల వరకు వెలుగుచుండును.

అరుణాచల పర్వతము పై ఈ జ్యోతి చుట్టు ఒక పరదా ఉంచబడును. కార్తీక నక్షత్రము వచ్చిన వెంటనే ప్రజలు ఈశ్వర విగ్రహమును సాయంకాలం 5.30 గం॥లకు దేవాలయము నుండి బయటికి తీసుకొని వత్తురు. అప్పుడు కొండలోని జ్యోతి వైపు ఒక బాణము ఆకాశము నందు విడువబడును. కొండలోని జ్యోతికై నియమింపఁబడిన వ్యక్తి వెంటనే ఆ పరదాను తొలగించును. అప్పుడు ప్రజలందఱు ఒక పెద్ద జ్యోతిని దర్శించి, చేతులను జోడించి నమస్కరించి, ఆరాధింతురు. వారు 'హరహరా, హరోహర' యని పెద్దగా ఉచ్చరింతురు.

దీని అంతరార్థమేమనగా నిరంతర ధ్యానముచే మానవుని హృదయ గుహయందు శాశ్వతముగా వెలుగుచున్న పరంజ్యోతిని ఎవ్వరు దర్శింతురో, వారు

అమృతత్వమునొందుదురు. ఆత్మ, లేక పరమశివుడు స్వయంప్రకాశము, జ్యోతి స్వరూపము, పరం జ్యోతి, సూర్యులకు సూర్యుడనెడి సందేశమును అరుణాచల జ్యోతి మనకొసంగెను.

పర్వతములోని మహాజ్యోతి పరమశివుడు, లేక పరమాత్మను సూచించును. బాణమే జీవుడు. జీవుని కప్పి వేయునట్టి అవిద్యయే పరదా. బాణము పరదాను దహింపఁజేసి, అది స్వయముగా మహాజ్యోతియందు లయించును. అదే విధముగా నీవు ధ్యానము మఱియు విచారణయనెడి అగ్నిచే అవిద్యను నశింపఁజేతు వేని పరమాత్మ, లేక పరంజ్యోతియందు లయింపఁగలుగుదువు.

కంచి, జంబుకేశ్వరము, తిరువణ్ణామలై, కాళహస్తి మఱియు చిదంబరము ఈయైదున్నూ భూతలింగ క్షేత్రములని చెప్పబడును. పృథ్విలింగము కంచియుందున్నది. జంబుకేశ్వరము నందు ఆపఃలింగమున్నది. తిరువణ్ణామలైలో తేజోలింగమున్నది. కాళహస్తిలో వాయులింగమున్నది. చిదంబరము నందు ఆకాశలింగమున్నది.

ఈ సమస్త ప్రపంచమునకు కారణమై యున్న పంచభూతములను సూచించు త్రిగుణాత్మకములగు పంచకోణ శిఖరమును ఈయైదు స్థలములు సూచించును. ఈ పంచ భూతములకు మధ్య తేజస్తత్వమున్నది. జీవుడు పరమాత్ముని, లేక పరమశివుని పొందు మార్గమునిది మనకు వ్యక్త మొనర్చును. ధ్యానమనెడి అగ్ని జీవుని అవిద్యను భస్మమొనర్చి, అతడు పరంజ్యోతి యందైక్యమగునట్లు సహకరించును.

వాక్కే బ్రహ్మమని వేదాంతి పలుకును. వాక్కే అగ్నియని అతడు నిరూపించి, తన ఐక్యతా సిద్ధాంతమును ఊహించును. అగ్నియే వాక్కునకు అధిష్టాన దేవత. వాక్కే అగ్ని. వాక్కే బ్రహ్మము.

రాత్రిగాని–పగలుగాని కాని సమయమునందు, సూర్య చంద్రులు కలిసి ప్రకాశించు చున్నప్పుడు పంచమూర్తులు, లేక పంచతత్త్వములు కలియును. పర్వతముపైన జ్యోతి పదునారుమైళ్ళ దూరమునుండి కానఁబడును. ఇది పూర్ణకళ, లేక బ్రహ్మమును సూచించును.

యోగి ధ్యాననిష్ఠలో సహస్రారము నందు జ్యోతినిఁగాంచును. అరుణాచల పర్వత శిఖరము సహస్రారమును సూచించును. నిర్వికల్ప సమాధి ద్వారా యోగి సహస్రారము నందు లయించును.

ఆణవ, కర్మ మరియు మాయయనెడి మలత్రయమును తొలగించుము. ఆత్మ జ్ఞానము, లేక శివజ్ఞానమనెడి అగ్ని యందు మనస్సు, ఇంద్రియములు మఱియు వాసనలను దహించి వేయుము మనస్సు, బుద్ధి, సూర్యుడు, నక్షత్రములు, విద్యుత్తు, అగ్నులను ప్రకాశింపజేయు జ్యోతులకు జ్యోతియైన పూర్ణప్రకాశమునొందుము. ఇదియే నిజమైన కార్తీక దీపము.

మిమ్ములనందరిని ఆ పరంజ్యోతి ప్రకాశింపజేయునుఁ గాక! శివుడు మీకు అధికమైన ప్రకాశము నొసంగును గాక! మీరు ఈ పరంజ్యోతియందులయించి, అమృతత్వమనెడి శాశ్వతానందమునుఁబడయుదురుఁగాక !

# భగవత్ కృప

**మూలం : శ్రీ అఖండానంద సరస్వతీ మహరాజ్        అనువాదం : శ్రీమతి టి. ఛాయాకృష్ణ**

శ్రీ శుకదేవుడిట్లనెను రాజా! కశ్యపుని ఆదేశానుసారం అదితి పండ్రెండు రోజుల పయోవ్రతము నారంభించినది. మనసుతో ఇంద్రియములను వశం చేసుకొని మనసుని వాసుదేవునిలో లగ్నము చేసినది. ఈ వ్రతంతో సంతోషించి స్వయంగా వాసుదేవుడు పీతాంబరధారి. శంఖ–చక్రగదాధారి, శ్రీహరి ఆమె యెదుట ప్రత్యక్షమయినాడు. ఎవరయితే భగవంతుడు ప్రత్యక్షము కాడు అంటారో వారు భగవంతుని భజన చేయలేదు, ధ్యానం చేయలేదు, మనోవైజ్ఞానిక తత్వము తెలియదు అని అర్థము. ఏ వస్తువును మనసులో దర్శించగలమో ఆ వస్తువు యొక్క దర్శనం కళ్ళు తెరచుకొని కూడ దర్శించగలుగుతాము. ఒకవేళ ఎవరైన జీవుని ప్రయత్నంతో, పురుషార్థంతో, ధ్యానంతో, మానసిక శక్తితో, భగవంతుని దర్శింపజాలరంటే అప్పుడు భగవంతుని కృప, భగవంతుని శక్తి, భగవంతుని దయతో దర్శనము కలుగగలదు. భగవంతుడు తన కెప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ ప్రత్యక్షమయి భక్తునికి దర్శనము ఇవ్వగలదు. భగవంతుడు ప్రత్యక్షమయినాడు. అదితికి చాలా ప్రసన్నత కలిగినది. భగవంతుని పూజించి, చేతులు జోడించి స్తుతించసాగినది.

యజ్ఞేశయజ్ఞ పురుషాచ్యుత తీర్థపాద

తీర్థశ్రవః శ్రవణ మంగళనామధేయః ॥

అపన్నలోక వృజినోపశమోదయాద్య

శం నః కృధీశః భగవన్నపి దీననాథః ॥

విశ్వాయ విశ్వభవనస్థితిసంయమాయ ॥

ప్రభో! మీరు ప్రసన్నులైనారంటే మనుష్యునికి బ్రహ్మదేవుని ఆయువు శరీరము లభించగలదు. ఇక శత్రువులను జయించటమన్న కోరికలో ఏమున్నది? 'అప్పుడు అంతార్యామి భగవంతుడు ఇట్లనెను – నీవు ఏమి కావాలనుకుంటున్నావో అది నాకు తెలుసు. నీ మనసులో స్ఫురించే మాట కంటే కూడ అంతరంగములో క్షేత్రజ్ఞుడిగా నేనే వున్నాను. 'ఇక్కడ చూడండి క్షేత్రజ్ఞుడు కూడ రెండు విధములు ఒకటి చిన్న క్షేత్రజ్ఞుడు, దానిని జీవుడంటారు. ఒకటి పెద్ద క్షేత్రజ్ఞుడు, దానిని ఈశ్వరుడు అంటారు. క్షేత్రజ్ఞుడిని వేరుచేసి, కేవలం వ్యక్తిని మాత్రం విచారణ చేశామంటే అక్కడి నుండి అద్వైత బ్రహ్మయే వెలువడుతాడు. భగవంతుడిపట్లనెను. 'దేవి! నేను క్షేత్రజ్ఞునిగా నీ హృదయములోనే వున్నాను. నాకు అంతా తెలుసు. దైత్యులు ఓడిపోవాలనీ, నీపుత్రులు సంపదను తిరిగిపొందాలని నీవు ఇప్పుడు కోరుకుంటున్నావు. నీ పుత్రులేమో స్వర్గములో ఆనందంగా వుండాలనీ, వారి శత్రువుల భార్యలు దుఃఖించాలనీ కూడ నీవు కోరుకుంటున్నావు. కానీ

ఇది అసురులకు మంచి అభివృద్ధి కలిగించే సమయము. వారిని ఓడించడము ఈ సమయంలో చాలా కష్టము. ఎప్పుడయితే భగవంతుడు బ్రాహ్మణుడు ఎవరిపైనయినా అనుకూలురై వున్నారంటే, మరి వారి ద్వారా ధర్మానుష్ఠానములు జరుగుతూ వుంటే అప్పుడు వారిపైన దండయాత్ర చేయకూడదు. ఈ సమయంలో వారిపై దండెత్తడము వలన మనకు మంచి జరగదు. 'న విక్రమస్తత్ర సుఖం దదాతి' (16) అయినా నీవు నన్ను ఆరాధించావు కాబట్టి ఏదో ఒక ఉపాయము చేయవలసి వుంటుంది. ఎందుకనగా నా ఆరాధన ఎప్పటికీ నిష్ఫలము కాదు. శ్రద్ధానురూపం ఫలహేతుకత్వాత్' (17) దానితో శ్రద్ధాను రూపమయిన ఫలము లభిస్తుంది. నీ పుత్రులు రక్షణ కొరకు నీవు ఈ అనుష్టానమును చేశావు. మరి నేను అట్లే నీ పుత్రులను ఎట్లు రక్షించగలను? నేను పుత్రుడనయి నీ పుత్రులను రక్షిస్తాను. సోదరుడు తన సోదరుడిపై పక్షపాతం చూపిస్తాడు అట్లే నేను తమ్ముడినై వచ్చి అన్నలను రక్షిస్తాను. ఇక మీరు వెళ్ళండి. మీ పతిని సేవించండి. అతనిలో నన్నే నారాయణుడినే చూడండి. నేను నీ పుత్రుడినై వస్తాను అన్న సంగతిని ఎవరికీ తెలియనీయకండి ఎందుకనగా దేవతల మాటను ఎంత గుప్తముగా వుంచితే, అది అంత ప్రభావము కలిగి వుంటుంది. గుప్తముగా వున్న దానినే మంత్రమని అంటారు. మంత్రి గుప్త భాషణే ధాతువుతో మంత్రశబ్ధము తయారవుతుంది. గురువు శిష్యుడికి చెవులో చెప్పిన మంత్రమును లోకములో తెలియబరచరాదు. అందుకనే భగవంతుడు ఇది గుప్త మంత్రము అని అన్నాడు. తర్వాత భగవంతుడు అంతర్ధానుడైనాడు. అదితికి చాలా ప్రసన్నత కలిగినది. ఆమె కశ్యపుడిని చాలా గొప్పగా సేవించినది. తనలో భగవంతుడు ప్రవేశించినాడని తెలియగానే కశ్యపుడు వీర్యాధానమును చేశాడు. అప్పుడు బ్రహ్మదేవుడు అదితి వద్దకు వచ్చి ఆమె గర్భములో నున్న భగవంతునిట్లు స్తుతించినాడు.

జియోరుగాయ భగవన్నురుక్రమ నమో2స్తుతే ।

నమో బ్రహ్మణ్యదేవాయ త్రిగుణాయ నమోనమః ॥ (25)

నమస్తే పృశ్నిగర్భాయ వేదగర్భాయ వేధసే ॥ (26)

జిజ్ఞాస, వేదములు రెంటిలోను, భగవంతుడుంటాడు. స్వర్గాదులు గుప్తములు. పరోక్షములు, వాటి సాధన ధర్మ వాక్యములవలననే తెలుస్తుంది. వేరే ఉపాయం లేదు. నిత్య అపరోక్షము సాక్షాత్ సాక్షి ఆత్మ యొక్క బ్రహ్మత కూడ వేదాంతముచే ఉపదేశింపబడినదే. వేదాంత వాక్యముల ద్వారానే బోధపడుతుంది. దాని కొరకు వేరే ఉపాయం లేదు.

పృశ్ని గర్భుడైన భగవంతుడు అదితి యొక్క గర్భములోనికి వచ్చాడు. బ్రహ్మ అతనిని స్తుతిచేస్తూ ఇట్లనెను. సృష్టికి పరమాశ్రయులు మీరు. ఆది మధ్య అంతములు మీరే. మీలో జన్మాదులు లేవు. అయినా కానీ ప్రయోజనము కొరకు మీరు జన్మను ధారణ చేస్తారు. ఇక ఇప్పుడు మీరు దేవతలను మరల స్వర్గములో స్థాపన చేయండి.

# శ్రీ పరమోన్నత మిత్రుడు, మనస్సు

**స్వామి చిదానంద**

నీ మహోన్నత సంపద, మహోన్నత ఆస్తి, మహోన్నత శక్తి, మహోన్నత మిత్రుడు, మహోన్నత సహాయకారి – నీ మనస్సు, నీతో రేయింబవళ్ళు ఇరువది నాల్గు గంటలు సదా సంసిద్ధుడైయుండే స్నేహితుడే నీ మనస్సు. నీవు ఒంటరిగా ఉన్నప్పుడు గాని, నిరాదరింపబడి యున్నప్పుడు గాని, నిరాశయందు మ్రగ్గుతున్నప్పుడు గాని, నీవు దుఃఖపూరితుడవై ఉన్నప్పుడు గాని, ప్రమాదకరమైన కష్టమునందు ఉన్నప్పుడు గాని, సదా సర్వదా నీకు సహాయకారిగా అందుబాటులో నిలిచియుండి, ఆ ఇబ్బందులనుండి బయటపడే మార్గాన్ని చూపే మార్గదర్శిగా ఉండేది నీ మనస్సు.

నీ మనస్సు యొక్క విలువను తక్కువగా అంచనా వేయకుము. అది నీ విలువైన మిత్రుడు. అది నీకు శుభకామిని. విలువకట్టలేని సహాయకారి. అది సమస్త శుభాలకు మూలము. ఆ విధంగా దానిని పరిగణించుము. ఆ విధంగా దానిని ఉపయోగించుకొనుము. అప్పుడు నీవు వివేకివి అగుదువు. అప్పుడు నీవు సంతోషాంతరంగుడవగుదువు.

మనస్సును నీ శత్రువుగా భావించి చిన్నచూపు చూచుట నీకు సరికాదు. నీవు నీ మనస్సుకొక అవకాశమివ్వవు. దాని విశేషమైన విలువ ఎంతో నీవు గుర్తించకున్నావు. నీవు దానిని అర్థం చేసుకొనజాలకున్నావు. మనస్సు పరాశక్తి స్వరూపము. జీవాత్మకు మనస్సు భగవంతుడు ప్రసాదించిన వరము. మనస్సు నీకు ముక్తిని ప్రసాదించును. నీతో నిరంతరము నీ పిలుపు కొరకై ఉండి, సదా సంసిద్ధముగా, నీకు సహాయకారిగా ఉండేది మనస్సు తప్ప ప్రపంచములో ఇంకేదియు లేదు.

కావున, నీ మనస్సును పరిరక్షించుకొనుచు చాలా జాగ్రత్తగా ఉండి, దయతో దానిని సంబాళించుము. రజోగుణము, తమోగుణము దీని శత్రువులు. బాహ్యాకర్షణల రూపంలో ఉన్న ప్రలోభములు, ఇంద్రియ విషయాలపట్ల ఇంద్రియాలు అలవాటుపడి, వాటియందు స్థిరపడి పోయియున్న వాటి ప్రవృత్తులు దీని శత్రువులు. దీని శత్రువులైన కామ, క్రోధ, లోభాలు నిమ్నఆత్మ యందుండును. కావున, నిమ్న ఆత్మనండి, అక్రమ తమో గుణముల నుండి, చెడు సహవాసము నుండి, సోమరితనము నుండి, పురాతన సంస్కారాల దాడినుండి నీ మనస్సును పరిరక్షించుకొనుము. నిర్మాణాత్మక కార్యములందు సదా నిమగ్నము చేసి, దానిని సత్సహవాసమునందు ఉంచుము. ఉన్నత స్థాయియందు దానిని ఉంచుము. నిమ్న ఆత్మ దానిని క్రిందికి లాగివేయకుండా చూడుము. నీ మంచి మిత్రునిగా దానిని ఉంచుకొనుము. నీ మనస్సుకు నీవొక మంచి మిత్రుడవు కమ్ము. దానితో మిత్రత్వము నెఱపుము.

నీ మనస్సుతో మంచిగా ఉండుము. దానికి న్యాయము చేయుము. దానిపై ఎల్లప్పుడు రాళ్ళురువ్వుతూ దానిని బలిపశువును చేయకుము. నీకు మనస్సును ఇచ్చినది భగవంతుడేనని దానివలననే నీవు మానవుడవైనావని, లేనిచో నీవు ఒక పశువువై యుండెడివాడవని తెలుసుకొనుము. ఒక మనస్సునిచ్చి భగవంతుడు నిన్ను మనిషిగా గావించినందువలన నిజమైన మానవమాత్రునిగా మెలగుము.

మనస్సును ఎందులకు వినియోగించుకొనాలో, ఏ విధంగా మలచుకొనాలో తీవ్రంగా ఆలోచిస్తే నీకు అవగతము కాగలదు. దానికి బోధించాలి. దానిని బలపరచాలి. అన్ని విధాల దానికి చేయూత నివ్వాలి. దాని ఆలనపాలనలు చూసుకొనుచు పోషిస్తూ దానిని నీ మహోన్నతమైన ఆస్తిగా తయారు చేసుకొనుము.

# అనిత్యమైన లౌకిక ప్రేమ

మూలము : స్వామి రామదాస్ అనువాదము : గరిగిపాటి కృష్ణ

ఒకానొక సాధువు ఒక గ్రామానికి సమీపములో నివసించేవాడు. ఒక భక్తుడు ఆ సాధువును ప్రతి రోజు దర్శించుకొనేవాడు. అతడు ఆ సాధువుతో తనను అతిగా ప్రేమించే తల్లితండ్రులే కాక భార్యకూడా అంతటి ప్రేమను తనపట్ల కలిగి ఉంటుందని చెప్పేవాడు. ఈ విషయాన్ని పదేపదే ఆ గ్రామస్థుడు ప్రతిరోజు సాధువుకు చెపుతూ ఉండేవాడు. అలా కొంతకాలము గడచిన తరువాత ఆ సాధువు భక్తునికి తన బంధువులు తన పట్ల చూపే ప్రేమలో ఎంత నిజాయతీ వుందో చూపించాలనుకున్నాడు. భక్తుని తన ఇంటికి వెళ్ళి తాను తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నట్లు నటించమని సాధువతనికి చెప్పాడు. ఆ గ్రామస్థునికి సాధువు ఒక మాత్రను యిచ్చి దాన్ని యింటికి వెళ్ళాక తీసుకోమని చెప్పాడు. ఆ మాత్ర ఎవరైతే తీసుకుంటారో అతడు చూచేవారికి చనిపోయినట్లనిపించినా అంతర్ముఖంగా పూర్తి మెళకువ మరియు ఎరుక కలిగి వుంటాడు.

భక్తుడు దానికంగీకరించి, తన ఇంటికి వెళ్ళి తాను తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నట్లు నటిస్తూ, సాధువు ఇచ్చిన మాత్రను వేసుకుంటాడు. అతని తల్లితండ్రులు, భార్య, పిల్లలు, మిగతా బంధువులందరూ అతడు చనిపోయాడనుకొని రోదిస్తూ వుంటారు. కొంత సమయము గడిచిన పిదప ఆ సాధువు వారి ఇంటికి వచ్చి మీరందరూ ఎందువలన దుఃఖిస్తున్నారని ప్రశ్నిస్తాడు. వాళ్ళు తమ దుఃఖానికి గల కారణమును వివరించి, ఆ సాధువును అతనికి ప్రాణభిక్ష పెట్టవలసిందిగా అర్థిస్తారు. అంత ఆ సాధువు "నేను ఈతనికి ప్రాణము పోయగలను గాని, దానికి బదులుగా మీలో ఎవరైనా ఒకరు మీ ప్రాణము యివ్వవలసి వుంటుంది" అని చెప్పాడు. ఇలా అని ఆ సాధువు తన భక్తుని తల్లిని పిలిచి "అమ్మా! నీవు నీ కుమారుని ఎంతో ప్రేమిస్తావు కదా! నీవు అతనికోసం ప్రాణత్యాగము చేయవచ్చును కదా! అదీ కాక నీవిప్పటికే ముదుసలివి కనుక ఎలాగూ ఎక్కువ కాలము జీవించి వుండవు", అని అంటాడు. అప్పుడా తల్లి ఏడుపు ఆపి ఇలా అంటుంది, "నేను నా ఈ ఒక్క కొడుకు కోసమని ప్రాణత్యాగము ఎలా చేస్తాను? నా చిన్న కొడుకులు నేను చనిపోతే చాలా ఇబ్బందులు పడతారు. అందుచేత నేను మీరు చెప్పిన విధంగా చేయలేను." అంతట ఆ సాధువు భక్తుని తండ్రిని కూడా అదే విషయమై ప్రశ్నించగా అతడు

కూడా తల్లి లాగే తనవల్ల సాధ్యపడదని చెప్తాడు. అప్పుడా భక్తుని భార్యను సాధువు ఇలా అడిగాడు. "పోనీ నీవైనా నీ ప్రియమైన భర్త కోసం ప్రాణములివ్వలేవా? అతడు చనిపోయాక, నీవు భర్తలేని స్త్రీగా జీవించడం నిరుపయోగమే కదా?" దానికామె ఇలా బదులిచ్చింది. "నాకు ఇతంతు యోగాన్ని విధి లిఖిస్తే, దాన్ని ఎవరైనా ఎలా మార్చగలరు? నా తల్లిదండ్రులు నా మరణ వార్తను విని తట్టుకోలేరు. వారి గుండె బ్రద్దలవుతుంది. అదీకాక, నేను నా పిల్లల రక్షణ బాధ్యతను వహించాలి. అందువల్ల మీరు చెప్పినట్లు చేయడం నా వల్ల కాదు." అందరి వంతు అయ్యాక సాధువు భక్తుని పిల్లలను పిలిచి ఒక్కొక్కరిని అడిగితే వారందరూ కూడా తమ ప్రాణాలివ్వడానికి ససేమిరా అన్నారు.

అంత యిదంతా గమనించిన భక్తుడు, తాను పరుండిన శయ్యమీద నుండి ఒక్కసారిగా లేచి ఆ సాధువుతో యిలా అన్నాడు. "నేను వీళ్ళందరూ నన్ను నిజంగా ప్రేమిస్తున్నారనుకొన్నాను. ఇప్పుడు నాకు సత్యము బోధ పడింది. నేను వీరితో యింకొక్క క్షణము కూడా వుండను. నేను కూడా మిమ్మల్ని అనుసరిస్తాను." అంటూ ఆ సాధువుతో వెళ్ళిపోయాడు. ఇది మన బంధువులకు మన మీద వుండే నిజమైన ప్రేమ.

దైవము నీకు వెలుపల నుండి కల్గించు కష్టములు నీలోన మానవతను పెంపొందిపజేయుటకే కల్గించును. నీవు పడిపోక నిల్చుటకు నీ అంతర్గతవాసియై సదా కాపాడుచునేయుండును. నీవు బాహ్యమునకే చూచుట అలవరచుకొనుటచే కష్టములే నీకు కాన్పించుచున్నవి. కాని అంతర్ముఖుడవై నీలోని జ్యోతిని దర్శించుట అలవరచుకొంటివేని, నీవు బలహీనుడవని విచారించవలసిన పనిలేదు. ఒకసారి గుర్తించితివా యీ కష్టములకు దుఃఖింపక వానిని దూది పింజల వలె నెగురగొట్టి చిరునగవుతో నిలువగలవు. అమావాస్య నిశ నీకు జ్యోతిర్మయము కాగలదు.

**స్వామి ఓంకార్**

విషయ వాసనలు మొదలగు వాటిని మానసిక మలినాలు అంటారు, వాటిని నిర్మూలించుటయే మనస్సును శుద్ధి పరచుకొనుట యగును. వాసనలు కనుమరుగైతే మనస్సులోని ఆలోచనాతరంగాలు కూడా అణగారి, మనస్సు నిశ్చల స్థితికి చేరుకొనును. నిశ్చల మనస్సునందే భగవానుడు సాక్షాత్కరింపబడతాడు. కావున ఆ నిశ్చలత కోసమే ప్రతి సాధకుడు పరితపించును.

**స్వామి సచ్చిదానంద**

# శ్రీ తులసీ సర్వస్వము

జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యశర్మ

## తులసి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియమైనది.

**శ్లో॥ యోగీనాం విరతానాంచ, కామినాంచ యథా రతే ।**

**పుష్పేష్వపిచ సర్వేషు, తులసీ చ తథా హరేః ॥** (స్కాంద పురాణం)

తా॥ యోగీశ్వరులకు కోర్కెలు లేకుండుటయందు ఎంత ఇష్టముండునో, కాముకులకు స్త్రీసంగమమునందు ఎంత ఇష్టముండునో, అట్లే శ్రీహరికి తన పూజకై తేబడు సర్వ పుష్పములయందును తులసీమంజరి, తులసీ దళముల మీద అంతటి ఇష్టముండును అని స్కాందపురాణము చెప్పినది.

**శ్లో॥ నిరస్య మాలతీపుష్పం, ముక్తాపుష్పం సరోరుహమ్ ।**

**గృహ్ణాతి తులసీం శుష్కా మపి పర్యుషితం హరిః ॥** (స్కాంద పురాణం)

తా॥ తన పూజకై తేబడిన మాలతీపుష్పమును, ముక్తాపుష్పమును సరోజమును, (పద్మమును), కూడ వద్దని తోసివేసి, ఎండిపోయిన పర్యుషితమైన (కొన్ని రోజుల క్రింద కోయబడిన) తులసీ దళములనే ప్రేమతో శ్రీహరి స్వీకరించును అని స్కాందపురాణము పేర్కొనుచున్నది.

**శ్లో॥ యత్ ఫలం సర్వుపుష్పేషు, సర్వ పత్రేషు నారద ।**

**తులసీదళ మాత్రేణ ప్రాప్యతే కేశవార్చనే ॥** (స్కాంద పురాణం)

తా॥ శ్రీ హరిని అర్చించు విషయములో సర్వపుష్పములను అతనికి సమర్పించి ఏ ఫలమును భక్తులు పొందుదురో, అట్లే సర్వపత్రములను సమర్పించి ఏ ఫలమును భక్తులు పొందుదురో, ఒక్క తులసీ దళమును మాత్రమే శ్రీహరికి సమర్పించి, ఆ ఫలమునంతటిని పొందవచ్చును. అని స్కాందపురాణము వక్కాణించుచున్నది.

## తులసి భగవంతునకు కూడ దుర్లభమైనది.

**శ్లో॥ కృష్ణాప్యథవా2కృష్ణా, తులసీ కృష్ణ వల్లభా ।**

**సితావా ప్యథవా కృష్ణా ద్వాదశీ వల్లభా హరేః ॥**

**వల్లభత్వాత్ న గర్జంతి కౌస్తుభాదీ న్యహర్నిశమ్ ।**

**యావ న్న ప్రాప్యతే కృష్ణా తులసీపత్రమంజరీ ॥** (విష్ణు రహస్యం)

తా॥ కృష్ణ (నల్ల) తులసిగాని, తెల్లతులసిగాని, ఏదయిననూ, శ్రీకృష్ణునకు మిక్కిలి ప్రీతికరమైనవే, ద్వాదశినాడు రెండు రకముల తులసిలతో పూజనందుకొనుటకు శ్రీకృష్ణుడు

ఉత్సాహపడుచుండును. కృష్ణుని శరీరముపై ఎంతవరకు అలంకారార్థము తులసిదళము ఎక్కదో అంతవరకు అతని శరీరముపై ఉండు కౌస్తుభాది రత్నములు తమ కాంతిని ప్రదర్శింపలేక వెలవెల పోవుచుండును. కాని ఒక్క తులసి దళము భక్తునిచే భగవంతుని వక్షఃస్థలము మీద ఉంచబడినచో శ్రీకృష్ణుడు ఆ తులసి దళమునే మహాభరణముగా భావించును కాని, కౌస్తుబాధులను మన్నించడు. అందువలన తులసీదళముముందు కౌస్తుబాధులు విలువను కోల్పోయి, వెలవెల పోవుచుండును అని ఇందలి భావము. విష్ణు రహస్యమునందు ఈ విషయము పేర్కొనబడినది.

## తులసిని గూర్చి అనురాగము గలవాడే మహాత్ముడు

అని పెద్దలనుచుండుటను మనము వినుచుందుము. మానవజన్మను సఫలము చేసికొనదలచినవాడు ఆస్తికుడై, తులసీ మహాత్మ్యమును గూర్చి తెలిసికొని, దానిని ఇంటిలో పెంచి, పూజాదికములలో ఉపయోగించిన, భగవదనుగ్రహపాత్రుడు కావలెను. అట్టివాడే మహాత్ముడగును అని మహాజనులవాక్యము.

## తులసిని అవమానించుట ఘోరాపచారము

**శ్లో॥ నావజ్ఞా జాతు కార్యా స్యా ద్భృత్యభావా న్మనీషిభిః ।**
**యదా హి వాసుదేవస్య వైకుంఠే భోగవిగ్రహః ॥**
**సాలగ్రామ శిలారూపం స్థావరం భుమి దృశ్యతే ।**
**తథా లక్ష్మీత్వ మాపన్న స్తులసీ భోగవిగ్రహః ॥**
**స్థావరం రూపం భువి లోక హితాయ వై ।**
**స్పృష్టా, దృష్టా, రక్షితాచ మహాపాతకనాశినీ ॥** (పద్మ పురాణం)

తా॥ వైకుంఠములోని భోగవాసుదేవుని భోగవిగ్రహమును ఎట్లు మానవులు అవమానింపరాదో అట్లే, వివేకవంతులయినవారు సేవక భావముతో ఎన్నడును తులసిని అవమానింపరాదు. విష్ణువు సాలగ్రామ శిలారూపములో స్థావరమైన ఆకారముతో ఈ లోకమునందు దర్శనము నిచ్చుచుండును. అట్లే తులసీవృక్షము లక్ష్మితో ఐక్యమును పొంది, భూలోకములో భోగవిగ్రహముగా దర్శన మిచ్చుచున్నది. ఈ తులసి చెట్టు, లక్ష్మీదేవికి రెండవ స్థావరరూపమున లోకహితముకొఱకై భూ మండలములో ఆవిర్భవించినది. కనుక ఈ వృక్షమును తాకినను, చూచినను, పోషించినను మహాపాతకములను నశింపజేయునదై, జీవులను రక్షించుచుండును అని పద్మ పురాణము పేర్కొనినది.

# తెలివితక్కువ ఈగ

అనగనగా ఒక ఊరిలో ఓ ఈగ తన చిన్న స్వంత ఇంటిలో నివసించేది. ఆ ఈగ ఒక రోజు తన ఇల్లు అలుకుతుండగా, ఆకస్మాత్తుగా తన పేరు మరచిపోయింది. తన బుఱ్ఱ ఎంత బద్దలు కొట్టుకున్నా, తానెవరో తాను గుర్తుచేసుకోలేక పోయింది.

"అమ్మో! నే నెవరో నాకు తెలియకుండా ఎలా బ్రతుకగలను?" అని ఎంతో భయపడింది. దానితో అది ప్రక్క ఇంటిలోని ముదుసలికి నా పేరు గుర్తున్నదేమో? అడుగుతాను అనుకున్నది. ఆ ఈగ ఆ ముదుసలి దగ్గరకు ఎగిరివెళ్ళి, ఆతృతగా, అవ్వా! అవ్వా! దయచేసి నే నెవరో? నాకు చెప్పవా?" అన్నది. ఆ అవ్వ తన ముడుతల ముఖం తడుముకుంటూ, ఈగ పేరు గుర్తుకు తెచ్చుకోవడానికి ఎంతో ప్రయత్నించింది. కానీ ఆమె వల్ల కాలేదు. దానితో ఆమె తల అడ్డంగా ఆడిస్తూ, నేను ఎంత ఆలోచించినా నాకు గుర్తుకు రావడం లేదు, నేను బాగా ముదుసలినయ్యాను కదా? నీవు దొడ్డిలో ఉన్న నా కొడుకును అడుగు, అతనికి నీ పేరేమిటో? తెలిసియుండవచ్చు," అన్నది.

వెనుక వైపున ఉన్న దొడ్డిలో ఆ ముసలవ్వ కుమారుడు కఱ్ఱలు కొడుతూ ఉన్నాడు. ఈగ అతని వద్దకు రివ్వున ఎగురుకుంటూ పోయింది. అది ప్రక్కనున్న ఓ గోడమీద వాలి తీయగా ఇట్లడిగింది, "ఓ అవ్వకొడుకా! అవ్వకొడుకా! నా పేరు నీకు గుర్తుందా?" అప్పుడాయువకుడు తన పని ఆపి, ఈగవైపు చూసి తల అడ్డంగా ఊపుతూ, "ఇప్పుడీ తీరికలేని పనిలో నాకిలాంటి విషయాలేం గుర్తుంటాయ్, అప్పుడప్పుడూ నా పేరు నేనే మరచిపోతుంటాను, ఇక నీ పేరేమి గుర్తుంటుంది?" అన్నాడు.

దానితో ఆ ఈగ ఇబ్బంది పడింది. ఆ అవ్వగారి కుమారుడు కాస్త నొచ్చుకుంటూ, విచారపడకు, నా చేతిలోని గొడ్డలినడుగు, దానికి నీ పేరు గుర్తున్నదేమో!" అన్నాడు. దానికి ఆ ఈగ ముఖం వికసించింది. అది గొడ్డలిదగ్గరకు వెళ్ళి, ఆందోళనగా, "ఓ అవ్వ కొడుకు చేతిలోని గొడ్డలా! గొడ్డలా! నేనెవ్వరో నీకు గుర్తున్నదా?" అని అడిగింది.

ఆ గొడ్డలి బలహీనంగా "ఇలా చూడూ! వేకువ జామునుండి ఈ మనిషి, నన్ను పైకి క్రిందకు ఊపుతూ, గట్టిగా ఉన్న ఈ ఎండు మొద్దులకేసి కొడుతున్నాడు. నాకు ఒక్కక్షణం కూడా విశ్రాంతినివ్వడం లేదు. నా తల తిరుగుతోంది. ఇలాంటి స్థితిలో నేను ఆలోచించి, నీ పేరు ఎలా గుర్తుకు తెచ్చుకోగలను?" అని గొణిగింది.

ఈగ ఇప్పుడు నిజంగా గాబరా పడింది.. "నే నెవ్వరో ఎవ్వరికీ తెలియకపోతే నేను పూర్తిగా తప్పిపోయినట్లే!? అలా ఆందోళనపడుతున్న ఈగను చూసి, గొడ్డలి దయతో, అంతగా బాధపడకు, నేను బాగా అలసిపోయి ఉన్నాను, కనుక నీ పేరు గుర్తుచేసుకోలేక పోయాను. మిగిలిన వారికి నీ పేరు గుర్తుండవచ్చు. క్రిందపడి ఉన్న ఈ కఱ్ఱ మొద్దును అడుగు. అది ఉదయం నుండి అలానే హాయిగా పడుకొని ఉంది. దానికి నీ పేరు గుర్తుండవచ్చు, " అన్నది.

ఆ ఈగ, కఱ్ఱమొద్దు దగ్గరకు ఎగురుకుంటూ వెళ్ళి, భూమి మీద వాలి నెమ్మదిగా, "ఓ అవ్వా! అవ్వా! అవ్వకొడుకా! అవ్వకొడుకు చేతిలోని గొడ్డలా! ఆ గొడ్డలి చేత నరకబడుతున్న ఓ కఱ్ఱ మొద్దా! నే నెవ్వరో నీకు గుర్తున్నదా?" అన్నది.

దానికి ఆ కఱ్ఱమొద్దు బాధగా మూల్గుతూ, "ఉదయం నుండి ఈ గొడ్డలి నిర్దయగా ముక్కలు ముక్కలుగా నరుకుతూనే ఉన్నది. ఇక్కడ నేను గొడ్డలి దెబ్బలతో గాయాలై చస్తూ ఉన్నాను. నీవెవరో నాకెలా గుర్తుంటుంది. చూడు! అక్కడ నను గన్న పెద్ద చెట్టు ఉన్నది. నీ వెవ్వరో మా అమ్మకు గుర్తుండవచ్చు, అన్నది. ఆ కఱ్ఱమొద్దు అలా మాట్లాడుతూ ఉన్నప్పుడే గొడ్డలి గాలిలో బరువుగా పైకి లేచి, తనను గట్టిగా కొట్టడం వల్ల, అది ఊప్పుతూ నెఱ్ఱలు బారింది. ఆ గొడ్డలి తన మీద కూడా పడుతుందేమోనని భయంతో ఈగ తుఱ్ఱున ఎగిరి వెళ్ళిపోయింది. అది చెట్టు దగ్గరకు వెళ్ళి, ఓ కొమ్మమీద వాలింది.

"ఓ అవ్వా! అవ్వా! అవ్వకొడుకా! అవ్వకొడుకు చేతిలోని గొడ్డలా! ఆ గొడ్డలి చేత నరకబడుతున్న ఓ కఱ్ఱ మొద్దా! ఆ కఱ్ఱమొద్దుకు తల్లియైన ఓ వృక్షమా! నే నెవ్వరో నాకు చెప్పగలవా?" అని ఈగ ఆశగా అడిగింది. ఆ వృక్షం దీర్ఘంగా నిట్టూర్చి, కన్నీరు కారుస్తూ "నాతో పరాచికాలడ్డానికి ఇదా సమయం? నా బిడ్డలు నా కళ్ళెదురుగానే ముక్కలుగా ముక్కలుగా నరకబడుతున్నారు. నీవేమో వచ్చి, పిచ్చి ప్రశ్నలేస్తావా? నిజంగా నీవెవరో తెలియకపోతే? నా మొదలుకు కట్టబడియున్న ఈ ఆడ గుఱ్ఱాన్ని అడుగు. ఇక నీ గొడవతో నన్ను విసిగించకు," అని అసహనంగా అన్నది.

దానికి ఆ ఈగ ఎంతో నొచ్చుకున్నది. "నేను నిన్ను ఓ చిన్న విషయమే కదా అడిగింది. దానికే ఇంతగా సణగాలా?" అంటూ గుఱ్ఱం దగ్గరకు చేరి, "ఓ అవ్వా! అవ్వా! అవ్వకొడుకా! అవ్వకొడుకు చేతిలోని గొడ్డలా! ఆ గొడ్డలి చేత నరకబడుతున్న ఓ కఱ్ఱ మొద్దా! ఆ కఱ్ఱమొద్దుకు తల్లియైన ఓ వృక్షమా! ఆ వృక్షానికి కట్టివేయబడ్డ ఓ ఆడ గుఱ్ఱమా! నే నెవ్వరో నాకు చెప్పగలవా?" అన్నది. దాని ఆ ఆడ గుఱ్ఱం బాధతో మూల్గుతూ "ఈగా! ఇటు చూడు, నేను పురిటి నొప్పులతో బాధపడుతున్నాను, ఓ బిడ్డకు జన్మనివ్వబోతున్నాను. సులభ ప్రసవానికి గాను, నేను కొద్దిగా అటునిటు కదలాలి, కానీ వారు నన్ను తాడుతో కట్టివేశారు, ఇలాంటి స్థితిలో నీ పేరు నే నెలా గుర్తుంచుకోగలను? నా కడుపులోని బిడ్డనడుగు, దానికి నీ పేరు తెలిసియుండవచ్చు," అన్నది.

ఈగ నిట్టూర్చింది, తనను తాను తెలుసుకోవడం ఎంత కష్టం! అప్పుడది ఆ ఆడగుఱ్ఱం పొట్ట దగ్గరకు వెళ్ళి పుట్టబోయే గుఱ్ఱప్పిల్లతో, "పురిటి నొప్పులు పడుతున్న ఆడ గుఱ్ఱం యొక్క పుట్టనిబిడ్డా! నేనెవరో నీవు నాకు చెప్పగలవా?" అని గుసగుసలాడింది.

పొట్టలోని ఆ బిడ్డ బిగ్గరగా నవ్వుతూ,"హా, హా, హా, హి, హి,హి! నువ్వెంత తెలివి తక్కువ దానవు, నీవు ఇండ్లలో ఎగిరే ఓ మామూలు ఈగవు." అన్నది. అప్పుడు ఆ ఈగ ఆనందముతో గెంతులేస్తూ, "హెూ,హెూ,హెూ! నా పేరు ఈగ, నే నెవ్వరో ఇప్పుడు నాకు గుర్తుకు వచ్చింది. నే నొక ఈగను! ఈగను!" అనుకుంటూ సంతోషంతో ఎగిరిపోయింది.

ఎంత తెలివి తక్కువ ఈగ అది! ఎంత తెలివి తక్కువది! దానికి ఇరుగు పొరుగువారు తెలుసు, వారి పిల్లలూ తెలుసు, దానికి గొడ్డలి తెలుసు, కఱ్ఱమొద్దూ తెలుసు, చెట్టూ తెలుసు, ఆ చెట్టుకు కట్టబడిన ఆడ గుఱ్ఱమూ తెలుసు, దాని కడుపులోని బిడ్డా తెలుసు, ఇలా అన్నీ తెలుసుకానీ తానెవరో తనకు తెలియదు. ఎంత విడ్డూరం!!!

ఆ ఈగ వలే మనమూ మన సంగతి మరచిపోయి మిగిలిన వన్నీ గుర్తుంచుకుంటాము.

**చిన్మయామిషన్ వారి సౌజన్యంతో....**

# విజ్ఞప్తి - గోసంతతికై గోశాల విస్తరణ

**నమోదేవ్యై మహాదేవ్యై సురభ్యై చ నమో నమః । గవాం బీజ స్వరూపాయై నమస్తే జగదంబికే॥**
**మహాదేవీ, గోబీజ స్వరూపిణి, జగదంబికా । సురభిమాతా, నీకు నమస్కరించు చున్నాను.**

ప్రేమమూర్తులైన, ఆశ్రమ భక్తులకు పూజ్య స్వామి ఓంకార్ మరియు మాతాజీ వారి యొక్క దివ్య ఆశీస్సులు.

మీ అందరి సహకార సంపత్తులతో, ఆశ్రమంలో తలపెట్టిన బృహత్ పధకం అయిన “గోశాల మరియు కృష్ణమందిరం నిర్మాణం”, విజయవంతంగా పూర్తి అయ్యి మార్చి నెలలో పూజ్య మాతాజీ దివ్య హస్తములతో ఘనంగా ప్రారంభమయిన విషయం మీ అందరికీ ఇదివరలో పత్రికా ముఖంగా తెలియపరచడమైనది.

ఈ గోశాల నిర్మాణం వలన గోవులు, లేగదూడలు ఎంతో సౌకర్యంగా, ఆరోగ్యకరంగా ఉంటున్నాయని తెలుపుటకు చాలా ఆనందంగా వుంది. ఇందుకు గాను సహకరించిన సహృదయులు అయిన భక్తులు అందరికీ మరొక్కసారి కృతజ్ఞతలు మరియు ఆశీస్సులు.

గత సంవత్సర కాలంగా సంఖ్యాపరంగా పెరిగిన లేగదూడలు ఉండుటకు, సేద తీరి పచ్చిక మేయుటకు, వాటికి ప్రత్యేకంగా, కొంత విశాల ఆవరణతో కూడిన చిన్న షేడ్ నిర్మాణం అవశ్యం అనిపించింది.

ఈ ప్రతిపాదనలో, 100’ × 50’ అడుగుల కొలతలు గలిగి, ప్రహారి గోడ, గేటుతో కూడిన ఒక విశాల ఆవరణ, అందులో 20’×40’ సైజు గల, ఒక రేకుల షెడ్ మరియు చిన్న నీటి తొట్టి నిర్మించాలని తలపెట్టడం అయ్యింది.

ఈ ప్రతిపాదనకు సుమారుగా రూ.6.50 లక్షలు కాగలదని అంచనా వేయడం అయ్యింది.

ఈ బృహత్కర నిర్మాణంలో భాగస్వాములు కాదలచిన ఆశ్రమ భక్తులు, ఔత్సాహిక ఆశ్రమ భక్తులు, ఔత్సాహిక దాతలు విరాళములు ధనరూపంలో/చెక్కు/ ఎస్.బి.ఐ. కత్తిపూడి అకౌంట్ నెం. 11003309435కు ఆన్‌లైన్ ద్వారా శ్రీ శాంతి ఆశ్రమం పేరున పంపగలరని విజ్ఞప్తి. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకముగా లేదా ఇమైల్ ద్వారా లేదా మొబైల్ నంబరు 7382009962కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు. మీ విరాళములకు సెక్షన్ 80జి ప్రకారము ఆదాయపు పన్ను మినహాయింపు కలదు. రూ. 10,000/–కు పైన ఇచ్చిన దాతల పేర్లు శిలాఫలకము మీద వ్రాయబడును. ఈ బృహత్తర కార్యక్రమంలో వారి వారి శక్త్యానుసారము సహకరించవలసినదిగా మా విన్నపము.

ఓం తత్ సత్

గురుసేవలో
**వినమ్రానంద సరస్వతి**

## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ, కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435కు ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా లేదా మొబైల్ నంబరు 7382009962కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం. 11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)

వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

## విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ యొక్క నివసించే ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆదేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు mattavvs07@gmail.com కి తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు :State Bank of India, 11 Sansad Marg, New Delhi-110001

A/c Name : THE MISSION OF PEACE - FCRA A/c No : 40127798428

Swift Code : SBININBB104

**1. మాతృ ఆశ్రమం**
శ్రీ శాంతి ఆశ్రమము
తోటపల్లి కొండలు, పిన్ : 533 446.
వయా శంఖవరం, తూ.గో.జిల్లా.
సెల్ : 7382009962
రిసెప్షెన్ : 6305349677
e-mail:srisanthiashram@gmail.com

**2. విశాఖ : శాంతి ఆశ్రమము**
లాసన్స్‌బే, పెదవాల్తేరు – 530 017
విశాఖపట్నం.
ఫోన్ : 0891 – 2538689
e-mail : srisanthiashramvsp@gmail.com

**3. విశ్వశాంతి క్షేత్రం**
కైలాసగిరి, విశాఖపట్నం

**4. కోటగిరి శాఖ**
పీస్ సెంటర్, డార్‌మోనా రోడ్,
కోటగిరి – 643217, నిలగిరి జిల్లా.
తమిళనాడు.
ఫోన్ : 04266–271945
e-mail : vsvmsktg@yahoo.com
vsvmsktg@gmail.com

**5. కాకినాడ శాఖ**
శాంతి ఆశ్రమము, అశోక్ నగర్
కాకినాడ – 533 004.
తూ.గో.జిల్లా

**6. పిఠాపురం శాఖ**
స్టువర్టు పేట,
పిఠాపురం–533 450. తూ.గో.జిల్లా.

**Website : www.srisantiashram.org**

# దైవ సాయుజ్యము – స్మృత్యంజలి

**ది. 03–10–2021 ఆదివారం** డా॥ బందెల సూర్యనారాయణగారు (పాత డాక్టరు గారు) (శాంతి ఆశ్రమం) దైవసాయుజ్యం పొందారు. వీరు జీవిత కాలమంతయు మాతృఆశ్రమానికి తమ వైద్యసేవలు అందించారు. వీరి ఆత్మకు శాంతి కలిగి వీరి కుటుంబ సభ్యులకు ఓంకారస్వామి ఓదార్పునందించు గాక!

# కార్యక్రమములు – మాతృ ఆశ్రమం

**తేది 3–11–2021 (బుధవారం)** నరకచతుర్దశి సందర్భంగా ఉదయం 7.30 ని॥లకు శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి అర్చన. (కృష్ణ మందిరం)

**తేది 04–11–2021 (గురువారం)** దీపావళి సందర్భంగా ఉదయం 7.30 ని॥లకు శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి పూజ – సాయంత్రం 6.00 గం॥లకు శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి దీపపూజ (ప్రార్ధనా మందిరం)

**తేది 05–11–2021 (శుక్రవారం)** స్వామిని శారదా ప్రియానంద మాతాజీ జయంతి

**తేది 08–11–2021 (సోమవారం)** నాగచతుర్ధి సందర్భంగా శ్రీనాగేంద్ర అష్టోత్తర శతనామావళి

**తేది 15-11-2021 (సోమవారం)** క్షీరాబ్ధి ఏకాదశి ఉదయం 7.30 ని॥లకు శ్రీకృష్ణార్చన (శ్రీకృష్ణ మందిరం)

**తేది 16-11-2021 (మంగళవారం)** క్షీరాబ్ధి ద్వాదశి సాయంత్రం 6 గం॥లకు లక్ష్మీ నారాయణ తులసీ పూజ (ఉసిరి చెట్టువద్ద)

**తేది 18-11-2021 (లక్ష్మీవారం)** సాయంత్రం 6 గం॥లకు కార్తీక పౌర్ణమి సందర్భముగా శ్రీ రాధాదేవి అష్టోత్తర శతనామార్చన (శ్రీకృష్ణ మందిరం)

ఈ కార్యక్రమములన్నియు పూజ్యశ్రీ ఓంకార స్వామి వారి దివ్యాశీస్సులతో పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ వారి ఆధ్వర్యంలో శ్రీ గణేష్ ఆచార్య శ్రీ గంగరాజు మాస్టారు గారుచే నిర్వహింపబడును.

## విన్నపము

**దివ్యాత్మ స్వరూపులు, ఆశ్రమ భక్తులు, శ్రేయోభిలాషులకు, దాతలకు ప్రణామములు.**

**మీరు సహృదయముతో ఆశ్రమానికి యిచ్చే విరాళములు 3,000/-రూ॥ ఆపైన యిచ్చే విరాళములు మాత్రమే శాంతి పత్రికలో ముద్రించబడతాయని తెలియపరచుకొనుచున్నాము.**

**ఇట్లు**

**ఆశ్రమ యాజమాన్యం**

మనస్సు తానున్న ప్రదేశములో స్వర్గమును నరకముగను, నరకమును స్వర్గముగను మార్చగలదు. కావున స్వర్గ నరకముల సృష్టి కర్తలము మనమే. మనకు సంభవించిన ప్రతి విషయము మన మంచికేనని భావించాలి. ప్రేమ, దయ, కనికరములకు ఆలవాలమైయున్న భగవంతును శక్తిచే ప్రతీది నిర్ధయింబడును. విషయాలను తప్పుగా భావించి మనం దుఃఖపూరితుల మగుచున్నాము. బాహ్య జీవితములో మనం నిరంతరం భగవంతుని స్ఫురణ యందుంచు కొనుట వలన మనకు సమ్యక్ దృష్టి కలుగును.

**స్వామి రామదాసు**

# శాశ్వత అన్నదానం

1. శ్రీమతి పద్మావతి గుడిపాటి గారు 10,000/-
కేరాఫ్. శ్రీ సి. రామమూర్తి & శ్రీమతి అనసూయమ్మగారు (హైదరాబాద్)
ఉగాది సందర్భముగా
2. శ్రీ ఇళ్ళ కిరణ్ కుమార్ గారు 25000/-
కేరాఫ్. ఐ. కేశవరావు గారు (హైదరాబాద్) వీరి పుట్టిన రోజు సందర్భముగా
3. శ్రీ జి. రామలింగేశ్వరరావు గారు (రాజమండ్రి) 5000/-
వీరి తల్లిదండ్రులు శ్రీమతి మహాలక్ష్మి శ్రీ వీర్రాజు గార్ల జ్ఞాపకార్థం
4. శ్రీ పోకూరి మల్లిఖార్జున రావు గారు (ఏలూరు) 6111/-
వీరి శ్రీమతి కవిత గారి జ్ఞాపకార్థం
5. శ్రీ వి.వి.వి. శ్రీనివాసరావు గారు (కాకినాడ) 10,000/-
వీరి కుమారుడు చి॥ వెంకట సూర్య సాయికుమార్ గారి పుట్టినరోజు సందర్భముగా
6. శ్రీ ఎస్.వి.ఎస్.వి. ప్రసాదరావు గారు (భువనపల్లి) 10,000/-
వీరి కుమారుడు చి॥ శంఖ జీవేష్ గారి పుట్టిన రోజు సందర్భముగా

## విరాళములు

1. శ్రీ గణేష్ చరణ్ ఆచార్య గారు (శాంతి ఆశ్రమం) 2,620/-
గోగ్రాసం నిమిత్తం
2. శ్రీ శిద్ధానంద గిరి స్వామీజీ (శాంతి ఆశ్రమం) 13002/-
గోగ్రాసం నిమిత్తం
3. శ్రీమతి జి.బి.సి. లక్ష్మి గారు (విశాఖపట్నం) 6000/-
వీరి పుట్టినరోజు సందర్భముగా అన్నదానం
4. డా॥ వై. హేమ గారు (విశాఖపట్నం) 16000/-
వీరి పుట్టిన రోజు సందర్భముగా అన్నదానం
5. శ్రీ సి.హెచ్. సీతారామశాస్త్రి గారు (బిలాస్‌పూర్) 10,000/-
6. శ్రీమతి సంకా విజయలక్ష్మిగారు (బెంగుళూరు) 5000/-
గిత్తలషెడ్ నిర్మాణము నిమిత్తం
7. డా॥ వై. హేమ గారు (విశాఖపట్నం 2000/-
గోగ్రాసం నిమిత్తం

8. శ్రీ నూలు వీరకొండబాబు గారు & శ్రీమతి సూర్యప్రభ గారు (రాజమండ్రి) వీరికుమారుడు (లేటు) సాయి శ్రీరాం గారి పుట్టినరోజు సందర్భముగా అన్నదానం 3000/-

9. శ్రీ ఇళ్ళ కిరణ్ కుమార్ గారు (హైదరాబాద్) గోగ్రాసం నిమిత్తం 5000/-

10. శ్రీమతి రేణుక అశోక్ కుమార్ గారు (చెన్నై) 5000/-

11. శ్రీ కాతా సూర్య తేజ గారు (హైదరాబాద్) గోగ్రాసం నిమిత్తం 10,000/-

12. శ్రీ గాలి సోమశేఖర్ రావు గారు (విజయపురం) 10,116/-

13. శ్రీ ఆర్.ఆర్.కె.ఎస్.ఎస్. సత్యనారాయణ గారు (పెనుమత్ర) 5000/-

14. శ్రీ ఎన్.ప్రవీణ్ కుమార్ గారు (హైదరాబాద్) దసరా నవరాత్రులు పూజలు నిమిత్తం 5000/-

15. శ్రీమతి అనసూయమ్మ గారు (హైదరాబాదు) పూజ్య మాతాజీ గారి జన్మదినం నిమిత్తం 2000/-

16. శ్రీ ఐ. కేశవరావు గారు, శ్రీమతి విజయలక్ష్మి గారు (హైదరాబాద్) పూజ్యమాతాజీ వారి జన్మదినం నిమిత్తం 5000/-

17. శ్రీమతి సి.వి. రాజ్యలక్ష్మి గారు (వేళంగి) వీరి గృహప్రవేశం నిమిత్తం అన్నదానం 10,000/-

18. శ్రీ పోసిన సత్తిబాబు గారు (శాంతి ఆశ్రమం) పూజ్య మాతాజీ పుట్టిన రోజు సందర్భముగా 1116/-

19. శ్రీ పిచ్చిక వీర్రాజు గారు (విశాఖ పట్నం) 5000/-

20. శ్రీ కొల్లి ప్రసాద్ గారు శ్రీమతి సుబ్బలక్ష్మి గారు (కాకినాడ) పూజ్యమాతాజీ జన్మదినము సందర్భముగా 10,000/-

21. శ్రీ జి.ఎమ్.వి. రమణ గారు (న్యూఢిల్లీ) 2000/-

22. శ్రీమతి రావిపాటి రమాదేవి గారు (వేళంగి) వీరి కుమారుడు ఆర్. మధుసూధన రావు గారి జ్ఞాపకార్థం 10,000/-

23. శ్రీమతి బందెల సరోజినీ దేవి గారు (శాంతి ఆశ్రమం) 3000/-

24. శ్రీ పి.వి. రెడ్డినాయుడు గారు (నాశిక్) గోగ్రాసం నిమిత్తం 5000/-

25. శ్రీ పి.వి.రెడ్డినాయుడు గారు (నాశిక్) 5000/-
పూజ్యశ్రీ మాతాజీ జన్మదినము సందర్భముగా

26. శ్రీమతి బుద్దరాజు సత్యనారాయణమ్మ గారు (రాచపల్లి) 1000/-
గోగ్రాసం నిమిత్తం

27. శ్రీ బందెల సత్యనారాయణ గారు (శాంతి ఆశ్రమం( 9000/-
వీరి తండ్రిగారు డా॥ బందెల సూర్యనారాయణ గారి జ్ఞాపకార్థం

28. శ్రీ మెండి నందకుమార్ గారు (శాంతి ఆశ్రమం) 2232/-
పూజ్య మాతాజీ గారి జన్మదినము సందర్భముగా
మరియు దసరా పూజలు నిమిత్తం

29. శ్రీమతి యక్కల నిర్మల జ్యోతి గారు (గుంటూరు) 25000/-
గోదానం నిమిత్తం

30. శ్రీ పెన్మెత్స రామచంద్రరాజు గారు (జిన్నూరు) 20,000/-
పూజ్యమాతాజీ జన్మదినము సందర్భముగా

31. డా॥ పి.పి.ఆర్. విఠల్ గారు వీరి కుటుంబ సభ్యులు (భీమవరం) 5000/-
పూజ్య మాతాజీ గారి జన్మదినము సందర్భముగా

32. శ్రీ జపానంద స్వామి గారు (శాంతి ఆశ్రమం) 4016/-
పూజ్య మాతాజీ గారి జన్మదినము సందర్భముగా

33. శ్రీ. ఎస్. గణపతిరావు గారు, శ్రీమతి ఇంద్రాణి గారు (రాజమండ్రి)10,000/-
పూజ్య మాతాజీ గారి జన్మదినము సందర్భముగా

వర్షము లేక పైర్లన్నియు మాడిపడిపోయిన సమయమున మంచివర్షము కురిసిన జలమును కర్షకులు ఏలాగున ఒకబొట్టైన పోనీయక భద్రపరచియుంచి, పైరుకు ఉపయోగపరచుదురో, అలాగున తాపత్రయములో తపించు జీవుడు, దానినుంచి విముక్తి కొరకు పై చెప్పిన కృషీవలుల వలె భగవంతుడొసగిన జీవిత కాలమును ఒక్క క్షణమైన వ్యర్థపరచక జాగ్రత్త కలిగి ఉపయోగ పరచుచుండిన మాత్రమే ఈ జన్మములోనే తరించి ఆత్మ శాంతిని దైవ ప్రాప్తిని పొందగలుగును. ఇదే వైరాగ్యము యొక్క గుర్తు.

**శ్రీ సద్గురు మలయాళ స్వామి**

This Periodical is Registered with Registrar of Newspapers, New Delhi Vide R.No. 3447/57, Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2021-2023

## SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

1. Auto Biography of Swami Omkar (2 Volumes) .......... Rs. 150/-
2. Life and Teachings of Swami Omkar .......................... Rs. 10/-
3. Soham ........................................................... Rs. 10/-
4. Cosmic Fast ....................................................Rs. 20/-
5. Meditation.......................................................Rs.10/-
6. Om Japa ..........................................................Rs.10/-
7. Control of Mind ...............................................Rs.30/-
8. Cosmic Flashes ...............................................Rs.10/-
9. In the Hours of Silence ..................................... Rs.10/-
10. The Soul of Omkar ...........................................Rs.10/-
11. How I learned English .......................................Rs.10/-
12. Reincarnation of my Little Sister ........................Rs.10/-
13. God Realization Now and Here ............................Rs.10/-
14. Mystic Prayers and Poems ...................................Rs.20/-
15. The Divine Voice of Omkar ..................................Rs.40/-
16. Auto Biography of Omkar (Revised Edition) ..............Rs.100/-
17. Petals of Peace ...............................................Rs.20/-
18. The Story of my life and Work ..............................Rs.10/-
19. Priceless legacy of Swami Omkar ..........................Rs.10/-
20. The Four Initiations ..........................................Rs.10/-
21. Musings ...........................................................Rs.20/-
22. Peace Prayer ....................................................Rs.20/-

THE MISSION OF PEACE
శ్రీ శాంతి ఆశ్రమము
పోస్టు : శాంతి ఆశ్రమము
(వయా) శంఖవరం - 533 446.
తూ॥గో॥జిల్లా., (ఆ.ప్ర.)
ఫోన్ : 7382009962
email:srisanthiashram@gmail.com
www :www.srisantiashram.org

Printed Book

To

Printed by Padmanabha Offset Printers and Published by Swamini Vinamrananda on behalf of The Mission of Peace Sri Santi Ashram and Printed at Padmanabha Off-set Printers, Kakinada - 533 004 Cell : 93979 50719 and Published at Thotapalli Hills 533 446 Ph : 7382009962 Editor : Swamini Vinamrananda.